Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 207 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 22-08-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

- వాడీవేడి చర్చలు, నిరసనల మధ్య ముగిసిన పార్లమెంటు సమావేశాలు
- 120 గంటలు జరగాల్సిన సభ కేవలం 37 గంటలు మాత్రమే జరిగిన సమావేశాలు అనేక బిల్లులకు ఆమోదం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన దైనందిన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణ (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్ ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందేనని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టుపట్టాయి. అయితే ఎన్నికల సంఘం వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది.



అత్యంత కీలకమైన బిల్లులు కూడా ఆమోదం పొందాయి. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్‌పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటువంటి చర్చకు వీలులేకుండా ఎజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్‌సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు. ఇక ఎగువసభ రాజ్యసభ కూడా చివరి రోజున కూడా సర్ వివాదంపై గందరగోళం నడుమ నిరవధికంగా వాయిదా పడింది. సభలో అంతకు ముందు గందరగోళం నడుమ ఎటువంటి చర్చ లేకుండానే ఆన్‌లైన్ గేమ్స్ నిషేధం బిల్లు ఆమోదం పొందింది. పలు కీలక విషయాలపై చర్చకు వీల్లేకుండా పోయిందని ఇది బాధాకరం అని రాజ్యసభ ఉపాధ్యక్షులు హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సభ

మిగతా 2లో



## ఏపీ సముద్ర తీరానికి మహర్దశ..

- రూ.9,000 కోట్ల పెట్టుబడితో కీలక ఒప్పందం
- ఆంధ్రప్రదేశ్‌లో పోర్టుల అభివృద్ధికి కీలక ఒప్పందం
- ఏపీ మారిటైమ్ బోర్డ్, ఏపీఎం టెర్మినల్స్ మధ్య ఎంవోయూ
- రాష్ట్రంలోకి రూ.9,000 కోట్ల భారీ పెట్టుబడి
- దాదాపు 10,000 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో టెర్మినళ్ల నిర్మాణం, ఆధునికీకరణ
- ఏపీని మారిటైమ్ గేట్‌వేగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌ను తూర్పు తీరానికి ప్రధాన సముద్ర వాణిజ్య ముఖద్వారంగా (మారిటైమ్ గేట్‌వే), లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాత ఏ.పీ. మోలర్-మాయర్స్క్ గ్రూప్‌లో భాగమైన ఏపీఎం టెర్మినల్స్ (ఏపీఎంటీ) సంస్థతో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ (ఏపీఎంబీ) ఒక కీలక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో పోర్టులు, టెర్మినళ్ల అభివృద్ధి, ఆధునికీకరణ వేగవంతం కానుందని సీఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా రాష్ట్రంలో రూ. 9,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు 'ఏపీఎం టెర్మినల్స్' అంగీకరించిందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని పోర్టులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునికీకరించడంతో పాటు, ప్రపంచస్థాయి టెర్మినళ్లను నిర్మించనున్నట్టు వివరించారు. పారిశ్రామిక ప్రగతికి, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి

మిగతా 2లో

## ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే..

### - కొరత లేకుండా చూసే బాధ్యత మాది: పొన్నం



**హైదరాబాద్ :** తెలంగాణ రైతాంగానికి అవసరమైన ఎరువులు సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వందే అని, ఎరువుల కొరత లేకుండా చూసే బాధ్యత మాదేనని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎరువులపై మా గ్రామ స్థాయి నాయకత్వానికి అధికారులకు వ్యవసాయ రైతు వేదికల వరకు ఎలా సమన్వయం చేయాలని అప్రమత్తం చేస్తున్నాం అన్నారు. ఎవరు లేకున్న చెప్పులు లైన్‌లో పెట్టి బధనం చేయాలని చూస్తున్నారు..రాక్షసానందం పొందుతున్నారు. బీజేపీ, బిఆర్ఎస్‌లు.. కాంగ్రెస్‌కు వస్తున్న

మిగతా 2లో

## మూసీ నది అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ప్లాన్ సిద్ధం చేస్తే కాంగ్రెస్ అంచనాలు పెంచింది: కేటీఆర్

- ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని విమర్శ
- రూ. 16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ సిద్ధం చేశామన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ. 1.50 లక్షల కోట్లకు పెంచిందని ఆరోపణ



**హైదరాబాద్ :** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆయన విమర్శించారు. మూసీ నది అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ. 16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ. 1.50 లక్షల కోట్లకు పెంచడం శోచనీయమని ఆయన అన్నారు. ప్రజాధనం దుర్వినియోగాన్ని తాము కచ్చితంగా అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర

మిగతా 2లో



2లో

## విడివిడిగా ఉంటే అది పెళ్లి ఎలా అవుతుంది?: సుప్రీంకోర్టు

## ఉక్రెయిన్‌పై 574 డ్రోన్లు, 40 క్షిపణులతో రష్యా దాడి



2



2

## మియాపూర్‌లో దారుణం

## పెట్రోల్, డీజిల్ ధరల భారం ప్రజలపై పడనివ్వం: కేంద్రమంత్రి



2

# పార్లమెంట్ నిరవధిక వాయిదా

ఈ విధంగా సాగినందుకు బాధపడుతూ నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడీవేడి వాగ్వాదాలు, అనూహ్య పరిణామాల మధ్య గురువారంతో ముగిశాయి. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ ఆకస్మిక రాజీనామా, 'ఆపరేషన్ సిందూర్' పై ప్రధాని నరేంద్ర మోదీ-కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం వంటి కీలక పరిణామాలతో సభ దద్దరిల్లింది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)'కు వ్యతిరేకంగా విపక్షాల ఆందోళనలతో సమావేశాలు చివరి వరకు గందరగోళంగానే సాగాయి.

**ఈ సమావేశాల్లో చోటుచేసుకున్న ముఖ్యమైన పరిణామాలు ఇవి**

1. ఉపరాష్ట్రపతి రాజీనామా: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేశారు. ఇంకా రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉండగానే ఆరోగ్య కారణాలను చూపుతూ ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఆకస్మిక పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.
2. మోదీ-రాహుల్ మధ్య మాటల యుద్ధం: 'ఆపరేషన్ సిందూర్' అంశంపై లోక్‌సభలో ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌ను గుడ్డిగా నమ్ముతోందని మోదీ విమర్శించగా, ప్రభుత్వం భారత పైలట్ల సామర్థ్యాన్ని తక్కువ చేసిందని, కేవలం మోదీ ప్రతిష్ఠను కాపాడేందుకే ఈ ఆపరేషన్ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు.
3. ఎస్ఐఆర్ పై విపక్షాల ఆందోళన: బీహార్ ఎన్నికల ముందు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి పార్లమెంటు లోపల, బయట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టింది. 'ఓట్ల దొంగతనాన్ని ఆపండి' (స్టాప్ వోట్ చోరీ) అంటూ బ్యానర్లు ప్రదర్శిస్తూ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేసింది.
4. కీలక బిల్లులకు ఆమోదం: ఈ సమావేశాల్లో రాజ్యసభ 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్లు 2025'కి ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ఆన్‌లైన్‌లో డబ్బుతో ఆడే ఆటలను, వాటి ప్రకటనలను నిషేధిస్తుంది. మరోవైపు, తీవ్రమైన నేరారోపణలపై 30 రోజులు నిర్బంధంలో ఉన్న ప్రధానులు, ముఖ్యమంత్రులు, మంత్రులు రాజీనామా చేయాలని నిర్దేశిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఓ కీలక బిల్లును ప్రవేశపెట్టారు.
5. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాది పోరు: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటములు రెండూ దక్షిణాది రాష్ట్రాల అభ్యర్థులనే బరిలోకి దింపాయి. ఎన్డీఏ తరఫున తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి తరఫున తెలంగాణకు చెందిన జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పోటీలో నిలిచారు.
6. ఆరోపణలపై త్రిసభ్య కమిటీ: జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన 'క్యాష్-ఎట్-హోమ్' ఆరోపణలపై విచారణకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో సుప్రీంకోర్టు జడ్జి అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, సీనియర్ అడ్వొకేట్ పీవీ ఆచార్య సభ్యులుగా ఉన్నారు.
7. సభా పనితీరుపై స్పీకర్ అసహనం: విపక్షాలు ప్రణాళిక ప్రకారమే సభా కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టించాయని స్పీకర్ ఓం బిర్లా విమర్శించారు. మొత్తం 120 గంటలు జరగాల్సిన సభ కేవలం 37 గంటలు మాత్రమే పనిచేసిందని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశాల్లో లోక్‌సభ 12, రాజ్యసభ 14 బిల్లులను ఆమోదించాయి.

# ఎరువుల సరఫరా బాధ్యత కేంద్రానిదే..

సానుకూల వాతావరణం దెబ్బతీయాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలు, విద్యుత్ పై బాధ్యత వహిస్తుందన్నారు. ము కలిసి ఎరువులపై కేంద్ర ప్రభుత్వంను ఒత్తిడి చేయాల్సిందే అన్నారు. ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యులు, వ్యవ సాయ శాఖ మంత్రి యూరియా కొరతపై కేంద్ర ఫెర్టిలైజర్ శాఖ మంత్రి దృష్టికి తీసుకుపోయాం అన్నారు.
ఫసల్ భీమా రైతు భరో, రైతు బీమాపై ప్రజా పాలన ప్రభుత్వం తీసుకున్న విధంగా వేరే వాళ్ళు తీసుకోరు అన్నారు.యూరియా ఎవరు ఇస్తే వారికి ఓటు వేస్తామని కేటీఆర్ చెప్పున్నారని..10 సంవత్సరాలు మంత్రిగా చేసిన ఆయనకు యూరియా ఎవరు ఇస్తారో తెలియదా? అని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. యూరియా తెలంగాణ ప్రభుత్వం నుండి తయారు కాదని..ఇది ఉమ్మడిగా కూడా లేదని, యూరియా అంతా కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుందన్నారు. వివక్ష పూరితంగా.. ఉద్దేశ్య పూర్వకంగా ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు పంపిణీ, సన్న వడ్లకు రూ.500 బోనస్, 60 వేల ఉద్యోగాలు, 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా, 60 వేల ఉద్యోగాలు, గురుకుల మెస్ చార్జీలు పెంచామని.. ఇలాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి చూసి ఓర్వలేకే బదనాం చేసే కుట్ర జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు రైతులను భయభ్రాంతులకు గురి చేసి..రాక్షసానందం పొందుతున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేటీఆర్ భాష థర్డ్ క్లాస్‌కి మారిపోయింది**

కేటీఆర్ భాష థర్డ్ క్లాస్‌కి మారిపోయిందని మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు.తెలంగాణ బిడ్డగా రాజ్యాంగంలో అపార అనుభవం ఉండి, పేద గ్రామీణ వ్యవసాయం కు టుంబం నుండి వచ్చి హైకోర్టు, సుప్రీం కోర్టు జడ్జి గా చేసిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి అని పేర్కొన్నారు. నాయకోవి ధుడు రాజ్యసభలో కూర్చుంటే రాజ్యాంగం పరిరక్షించబడుతుందన్నారు.ఉప రాష్ట్రపతి అభ్య ర్థిగా ఇండియా కూటమి సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేసింది అన్నారు.
గోడ మీద ఉన్న బిఆర్ ఎస్ ఈ ఎన్నికల్లో ప్రజలకు వాస్తవాన్ని చూపెట్టే ప్రయత్నం చేయాలి వాళ్లకు అలాగే బీజేపీ వెంట వెళ్తారా? తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి గా ఇండియా కూటమి వెంట వస్తారా వారి విజ్ఞత కి వదిలేస్తున్నా..అన్నారు. మాకు బీజేపీతో ఉన్న అవగాహన కాంగ్రెస్ పార్టీని ఇలాగే తిడతారు..ఎన్డిఏ అభ్యర్థికి ఓటేస్తారా అని 9 తేది తెలుస్తుందన్నారు. ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అన్ని పార్టీలను కోరు. సుదర్శన్ రెడ్డి తెలుగు బిడ్డ..ఆయనకు అన్ని పార్టీలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేస్తున్న అని పేర్కొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల భారం ప్రజలపై పడనివ్వం: కేంద్రమంత్రి

- ప్రజలకు అందుబాటు ధరల్లో ఇంధనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- అంతర్జాతీయంగా ధరలు పెరిగినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయి
- ఎక్సైజ్ సుంకం తగ్గింపుతో వినియోగదారులకు ఊరట కల్పించాం
- ఇథనాల్ మిశ్రమంతో రైతులకు రూ.1.25 లక్షల కోట్లకు పైగా చెల్లింపులు
- విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తూ ఇంధన భద్రతకు చర్యలు

దేశంలోని ప్రతి పౌరుడికి అందుబాటు ధరల్లో ఇంధనాన్ని అందించడానికి, ఇంధన భద్రతను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో తీవ్ర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయని ఆయన గురువారం పార్లమెంటుకు తెలిపారు.
లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు ఆ భారం వినియోగదారులపై పడకుండా కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని వివరించారు. ఇందులో భాగంగా 2021 నవంబర్, 2022 మే నెలల్లో రెండు విడతలుగా పెట్రోల్‌పై లీటరుకు రూ.13, డీజిల్‌పై రూ.16 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్లు గుర్తుచేశారు. దీనికి తోడు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు మరింత ఊరటనిచ్చాయని తెలిపారు.
ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) కూడా 2024 మార్చిలో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు 2022 జూన్‌లో బ్యారెల్‌కు 116 డాలర్ల గరిష్ఠ స్థాయికి చేరినా, దేశంలో ధరలను నియంత్రించగలిగామని మంత్రి తెలిపారు. 2021 నవంబర్‌లో ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.110.04 ఉండగా, ఇప్పుడు అది రూ.94.77కు, డీజిల్ ధర రూ.98.42 నుంచి రూ.87.67కు తగ్గిందని అన్నారు. 2025 ఏప్రిల్‌లో ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 పెంచినప్పటికీ, ఆ భారాన్ని చమురు సంస్థలే భరించాయని, వినియోగదారులపై మోపలేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన భద్రత కోసం ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళుతోందని హర్దీప్ పురి అన్నారు. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచడంతో పాటు ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం ద్వారా 2014-15 నుంచి ఈ ఏడాది జులై వరకు రైతులకు రూ.1,25,000 కోట్లకు పైగా చెల్లింపులు జరిగాయని, దీనివల్ల రూ.1,44,000 కోట్ల విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అయిందని వివరించారు. పెట్రోల్‌లో 10 శాతం ఇథనాల్ కలపాలన్న లక్ష్యాన్ని నిర్దేశిత గడువు కంటే ఐదు నెలల ముందే (జూన్ 2022లో) సాధించామని, 2025 జులై నాటికి ఈ మిశ్రమం 19.93 శాతానికి చేరిందని ఆయన వెల్లడించారు.

# మియాపూర్‌లో దారుణం

- అనుమానస్పదస్థితిలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి
- హత్య లేదా ఆత్మహత్య...
- తినే ఆహారంలో విషం తీసుకొని ఆత్మహత్య లేదా ఎవరైనా కలిపారా....
- గ్రామంలో విషాదం ఛాయలు

ఒకే కుటుంబానికి చెందిన 5 మంది అనుమానస్పదా స్థితిలో మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.కర్ణాటక రాష్ట్రము కళబురిగి జిల్లా,తాలూకా సేడం గ్రామం రంజోల్ కు చెందిన నివాసం ఉంటున్న ఉప్పరి లక్ష్మయ్య (60),ఉప్పరి వెంకటమ్మ (55) లకు ముగ్గురు కుమార్తెలు, లక్ష్మి, కవిత (24),నవిత, కుమారుడు భగవత్ సాగార్ ఉన్నారు.
లక్ష్మయ్య కాలుకు గాయం కావడం వయసు కావడంతో ఇంటివద్దే ఉంటున్నాడు. అప్పుడప్పుడు స్థానికంగా కూలి పనులు చేస్తుండేవాడు. భార్య ఉప్పరి వెంకటమ్మ బాచుపల్లి లోని వికాస్ స్కూల్ లో అటెండర్ గా పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నారు. కుమారుడు భగవత్ సాగర్ స్థానికంగా ఆటో నడుపుతున్నాడు. గతంలో బాచుపల్లి వికాస్ స్కూల్ లో వాచ్మెన్ గా పనిచేసి రెండు అక్కడ నుండి మియాపూర్ మక్త మహబూబ్ పేట్ గ్రామంలో రేకుల గధులను అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. గత పధిరోజుల రోజుల నుండి రెండవ కూతురు కవిత, అల్లుడు అనిల్, కుమారుడు యూవన్స్ ఇక్కడే ఉంటున్నారు.
బుధవారం రాత్రి సమయంలో వెంకటమ్మ కు నిరాశ్నగా ఉందని చక్కర్ వస్తుందని బాచుపల్లి లోని సాయి కృష్ణ హిల్స్ కాలనిలో ఉంటున్న పెద్ద కూతురు లక్ష్మీకి ఫోన్ చేయడంతో లక్ష్మి, భర్త చాంద్ పాషా రాత్రి సమయంలో ఇక్కడికి వచ్చి తల్లి దండ్రులతో మాట్లాడి 11 గంటల సమయంలో తిరిగి వారి ఇంటికి వెళ్లారు.మరుసటి రోజు గురువారం ఉదయం 5 గంటలకు వెంకటమ్మ పనిచేస్తున్న స్కూల్ తోటి పని చేసే వాళ్ళు తలుపులు తట్టి లేపగా ఉలుకు పలుకు లేదు. మరికొంత సమయం తరువాత కూడా పక్కన ఉన్న నివాసితులు కూడా కుటుంబసభ్యులను లేపగా ఎలాంటి స్పందన లేదు. పెద్ద కూతురు లక్ష్మీకి తల్లి దాద్రులు ఎంత పిలిచినా నిద్ర లేవడంలేదని తలుపులు తీయడం లేదని సమాచారం అందించడంతో 7:30 గంటల సమయంలో ఇంటికి వచ్చి స్థానికులతో కలిసి తలుపులు బద్దలకొట్టి చూడగా తండ్రి లక్ష్మయ్య, తల్లి వెంకటమ్మ,దంపతుల రెండవ కూతురు కవిత ఆమె భర్త అనిల్, రెండు సంవత్సరాలు కుమారుడు యూవన్స్ పడుకొని ఉన్నారు ఎంత తట్టిన లేవలేదు 5 గురు విగత జీవులుగా పడి ఉన్నారు.పక్కన వామిటింగ్ చేసుకున్న ట్లు గుర్తించారు.పోలీసులకు సమాచారం అందడంతో మియాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్ అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు.అనుమానస్పదా స్థితిలో మృతి చెంది పడివున్నారు. పోలీసులు అనుమానస్పద మృతి గా కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని %ఎఱ% శివప్రసాద్ తెలిపారు.మృత దేహాలను కొండాపూర్ లోని ఏరియా అస్పత్రికి తరలించి అక్కడ నుండి పోస్టు మార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. కుటుంబసభ్యులు తినే ఆహారంలో విషం కలుపుకొని తీని మృతి చెందారా లేదా ఎవరైనా ఆహారంలో వారికీ తెలియకుండా విషం కలిపిన ఆహారం తిని మృతి చెందారా అని పోలీసులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.రాత్రి కుటుంబసభ్యులు తిన్న ఆహార పదార్థలు పరీక్షల నిమిత్తం క్లూస్ టీమ్ తీసుకెళ్లారు.

**స్నేహిడి దావత్ కు కుమారుడు**

వెంకటమ్మ, లక్ష్మయ్య దంపతుల ఉమరుడు భగవత్ సాగర్ స్థానికంగా ఆటో నడుపుతు జీవనం కొనసాగిస్తున్నాడు. వైజాగ్ లో స్నేహితుడి వివాహ రీసప్షన్ ఉందని 18 న స్నేహితులతో కలిసి వెళ్ళాడు. ఇంట్లో ఉన్న తల్లి దండ్రులు, కూతురు అల్లుడు మనవడి తో కలిసి మృతి చేందరు. కుమారుడు ఉంటే ఆహారం తినేవాడని ఇంట్లో భగవత్ లేకపోవడంతో ప్రాణాపాయం నుండి బయట పడ్డాడు. చిన్నకూతురు నవిత, భర్త దుర్గప్రసాద్ తో కలిసి లింగంపల్లి లో ఉంటున్నారు. పెద్ద అల్లుడు చాంద్ పాషా బాచుపల్లిలో సాయి కృష్ణ కాలనిలో అపార్ట్మెంట్ లో వాచ్ మెన్ గా పనిచేస్తు అమలి గా కూలి పనులు చేస్తున్నాడు.చిన్న అల్లుడు దుర్గప్రసాద్ స్థానికంగా బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.
అనిల్, కవిత మూడు సంవత్సరాల క్రిందట వివాహం జరిగింది. సేడం తాలుక, అనంతపురం గ్రామానికి చెందిన మణికప్ప,,సుశీల దంపతుల పెద్ద కుమారుడు అనిల్

# ఏపీ సముద్ర తీరానికి మహర్దశ..

మధ్య సమతుల్యత సాధించడం ఈ భాగస్వామ్యం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ భారీ పెట్టుబడితో రాష్ట్రంలో సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని వెల్లడించారు. పోర్టుల ప్రణాళిక, టెర్మినల్ కార్యకలాపాల్లో ఏపీఎం టెర్మినల్స్‌కు ఉన్న అంతర్జాతీయ అనుభవం, రాష్ట్రానికి ఉన్న వ్యూహాత్మక ప్రయోజనాలతో కలిసి ఆంధ్రప్రదేశ్ సముద్ర వాణిజ్య రంగంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశ తూర్పు తీరానికి 'మారిటైమ్ గేట్‌వే'గా, 'లాజిస్టిక్స్ హబ్'గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఆ దిశగా వేసిన ఒక బలమైన అడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు.

# మూసీ నది అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం ప్లాన్ సిద్ధం చేస్తే కాంగ్రెస్ అంచనాలు పెంచింది: కేటీఆర్

సుందరీకరణ పనులు పూర్తి చేయడంతో పాటు ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్ సమీపంలోని కొండపోచమ్మ సాగర్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ. 1,100 కోట్లతో అనుమతులు కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తిచేసినట్లు ఆయన వెల్లడించారు.

# విడివిడిగా ఉంటే అది పెళ్లి ఎలా అవుతుంది?: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** వైవాహిక బంధం విషయంలో సుప్రీంకోర్టు గురువారం అత్యంత కీలకమైన రూలింగ్ వెలువరించింది. పెళ్లి ద్వారా భార్య భర్తలయిన వారిలో ఎవరు కూడా ఈ బంధం ఉండగా ఇతరులపై ఆధారపడి ఉండరాదని ఈ తీర్పులో తెలిపారు. న్యాయమూర్తులు బివి నాగరత్న, ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం తమ రూలింగ్ వెలువరించింది. భార్య కానీ భర్త కానీ ఈ జీవిత బంధంలో ఉన్నప్పుడు తమకు తాము స్వతంత్రంగా ఉంటామని చెప్పడానికి వీల్లేదని బెంచ్ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఈ విషయంపై స్పష్టత నిచ్చింది. ఎవరైనా తాము తమకు తాము స్వతంత్రంగా ఉండాలని భావిస్తే అటువంటివారు అసలు వైవాహిక బంధంలోకి రావడం ఎందుకు? అని న్యాయమూర్తులు ప్రశ్నించారు.
అసలు వివాహం అంటే ఉమ్మడి జీవిత భాగస్వామ్య పక్షాల అనుబంధ విషయం, రెండు ఆత్మలు , వ్యక్తుల కలయికకు సంబంధించిన బంధం. ఈ పరిధిని దాటడానికి వీల్లేదని స్పష్టం చేశారు. పిల్లలు ఉండి విడిపోయి ఉంటున్న దంపతుల వ్యాజ్యం విచారణ దశలో సుప్రీంకోర్టు ఈ సామాజిక ప్రాధాన్యత అంశపు తీర్పు వెలువరించింది. ఈ కేసుకు సంబంధించి వీరిద్దరు కలిసి జీవిస్తే బాగుంటుంది. పుట్టిన సంతానం గురించి ఆలోచించాల్సి ఉందని తెలిపారు. వారు చిన్న పిల్లలు. పెద్దలు తలోదారిన ఉంటే వీరి భవిష్యత్తు ఏమవుతుంది? ఆలోచించాల్సి ఉంటుందని ధర్మాసనం మందలించింది. భార్యాభర్తలు అన్నాక అందరికీ ఏదో తగాదా ఉంటుంది. దీనితోనే విడిపోయి ఉండటం అనేది భావ్యం కాదని స్పష్టం చేశారు.
ఈ కేసులో సదరు భర్త సింగపూర్‌లో మంచి ఉద్యోగంలో ఉన్నాడు. పిల్లలతో భార్య హైదరాబాద్‌లో ఉంటోంది. సింగపూర్‌లో ఆయన చేష్టలు సరిగ్గా లేవని, తాను పిల్లలతో అక్కడికి వెళ్లేది లేదని, ఆయనపై ఆధారపడి బతికేది లేదని తెలిపింది. ఈ దశలో కోర్టు కలుగ చేసుకుని అంతా సానుకూలత ఉన్నప్పుడు , కలిసి జీవించడానికి, అందులోనూ పిల్లలతో కుటుంబ జీవనం గడపడానికి అభ్యంతరం ఏముంటుందని ప్రశ్నించింది. భర్త నుంచి సరైన హామీ భరోసా వచ్చేలా చూస్తామని, పెళ్లి అయిన తరువాత, పిల్లలు కూడా ఉన్నప్పుడు ఎవరికి వారుగా ఉండటానికి కుదరదని స్పష్టం చేశారు. దీనిపై ఆమె తాను అన్ని విషయాలు పరిశీలించి స్పందిస్తానని న్యాయస్థానానికి తెలిపింది. కాగా వీరి చిన్న కుమారుడి పుట్టిన రోజు శనివారం ఉంది. ఈ సందర్భంగా తండ్రి వద్దకు కొడుకును పంపించాలని, వీలయితే అంతా కలిసి వెళ్లాలని కోర్టు సూచించింది. పిటిషనర్ అయిన భర్త ఇప్పుడు హైదరాబాద్‌కు వచ్చాడు. సెప్టెంబర్ 1న వెళ్లుతాడు. తాను భార్య పిల్లలను తీసకుని సింగపూర్‌కు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని కోర్టుకు విన్నవించుకున్నాడు. ఈ కేసు తదుపరి విచారణ వచ్చే నెల 16వ తేదీకి వాయిదా పడింది.


# ఉక్రెయిన్‌పై 574 డ్రోన్లు, 40 క్షిపణులతో రష్యా దాడి

**రష్యా :** ఒకవైపు మూడేళ్ల యుద్ధానికి ముగింపు పలికే దౌత్యప్రయత్నాలు ఇటీవల జరిగినప్పటికీ రష్యా 574 డ్రోన్లు, 40 ఖండాంతర, క్రూయిజ్ క్షిపణులతో ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఈ దాడుల్లో ఒకరు చనిపోగా, 15 మందికి గాయాలయ్యాయని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది జరిగిన మూడో అతి పెద్ద దాడిగా దీనిని అభివర్ణిస్తున్నారు. దాడులు చాలా వరకు ఉక్రెయిన్ పశ్చిమ ప్రాంతంలోనే జరిగాయి. ఎందుకంటే అక్కడే పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు సమకూర్చిన మిలిటరీ సామాగ్రిని నిలువచేశారు. ఉక్రెయిన్‌లోని మిలిటరీ-ఇండస్ట్రియల్ సైట్లపైనే దాడిచేశామని, పౌర ప్రాంతాలపై దాడిచేయలేదని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టంచేసింది. హంగరీ సరిహద్దులో ఉక్రెయిన్ పశ్చిమ ప్రాంతంలో అమెరికా ఎలక్ట్రానిక్స్ ప్లాంట్‌ను కూడా రష్యా క్షిపణులు ధ్వంసం చేశాయని ఉక్రెయిన్‌లోని అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఆండీ హండర్ తెలిపారు. ఉక్రెయిన్‌లో అమెరిక పెట్టిన అతిపెద్ద కర్మాగారం 'ది ఫ్లెక్స్ ఫ్యాక్టరీ'. ఉక్రెయిన్‌లో అమెరికా వ్యాపారాన్ని రష్యా దెబ్బతీస్తోందని హండర్ అభిప్రాయపడ్డారు. ఇదిలావుండగా మాస్కో ప్రమేయం లేకుండా ఉక్రెయిన్‌లో భద్రతా ఏర్పాట్లు చేయడం తమకు ఆమోదం కాదని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లారోవ్ బుధవారం ప్రభుత్వ వార్తా సంస్థ ఆర్ఐఏ నోవోస్తీకి తెలిపారు. ఇదిలావుండగా సోమవారం ఓవల్ ఆఫీసులో ట్రంప్‌తో జెలెన్స్కీ సమావేశం అయినప్పుడు 'పుతిన్ చెప్పినట్లు ఉక్రెయిన్ యుద్ధరంగం పరిస్థితి అంత ఘోరంగా ఏమిలేదు' అన్నారు.

# బాధగా తింటున్నారా బరువు పెరుగుతారు!

**బరువు తగ్గేందుకు ఆహారపు మోతాదు తగ్గించడం, పదార్థాల్లో మార్పులు చేసుకోవడం మాత్రమే కాదు. ఆహారం పట్ల మన దృక్పథాన్ని కూడా స్పష్టంగా, సానుకూలంగా ఉంచుకోవాలని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. మనసు నిండా అపరాధ భావన పెట్టుకుని ఆరోగ్యకరమైనది తిన్నా సరే, అది శరీరానికి అనారోగ్యాన్నే చేకూరుస్తుందని అంటున్నారు. అందుకే బరువు తగ్గే క్రమంలో ఆహారంతో మన అనుబంధం ఎలా ఉండాలన్నదానికి సంబంధించి కొన్ని సూచనలు చేస్తున్నారు.**

మనసారా తినండి మైండ్‌ఫుల్‌నెస్ అనేది ఏ పనిలోనైనా ముఖ్యమే. అంటే చేస్తున్న పని మీద పూర్తి ఏకాగ్రత. అలాగే ఆహారం విషయంలోనూ. మనం ఏం తింటున్నాం, దాని రంగు, ఆకృతి, పోషకాలు, రుచి వీటన్నింటినీ అనుభవిస్తూ తినడం వల్ల పొట్టకు తిన్న అనుభూతితో పాటు శరీరానికి ఆరోగ్యం చేకూరుతుంది. బరువు తగ్గాలంటే ఇది ఈ సమయంలో ఇంతే తినాలి%ొ% అన్నట్టుగా కాకుండా, ఒక రోజు మొత్తంలోనో ఒక వారం మొత్తంలోనో మనం పూర్తి చేయవలసిన ఆహార లక్ష్యాలను పెట్టుకుని, వాటిని మనసుకు నచ్చిన వేళల్లో నచ్చిన విధంగా తినే ఏర్పాటు చేసుకుంటే పని సులభం అవుతుంది.
చోడ్‌దో అప్పుడప్పుడు మనం టెంప్ట్ అయిపోయి తినవద్దు అనుకున్న ఆహారాన్ని కూడా తినేస్తుంటాం. అలాంటప్పుడు 'ఇంక ప్లాన్ మొత్తం నాశనం అయిపోయినట్టే'%ొ% అని



ఫీల్ అవ్వకుండా, ఇవాళ నాకు నచ్చిన ఆహారాన్ని ఎంజాయ్ చేశాను, రేపటి నుంచి మళ్లీ నా ప్రణాళికను అనుసరిస్తాను అనుకోవచ్చు. లేకపోతే అపరాధ భావనతో కీరాదోసకాయలాంటి ఆరోగ్యకరమైన దాన్ని తిన్నా, అది కూడా మన బరువు పెరిగేలా పనిచేస్తుంది.
పూర్తిగా నములుతూ, నెమ్మదిగా, ఆకలిని గమనిస్తూ ఆహారం తీసుకోవడం అన్నది హాయిగా బరువు తగ్గేందుకు ఒక మంచి చిట్కా. ఇలా గమనించడం వల్ల నిజమైన ఆకలి లేదా ఊరికే ఆకలిలాగా కలిగే సంకేతాల మధ్య తేడా పసిగట్టవచ్చు. ఎవరైనా నచ్చిన ఆహారాన్ని తినేందుకు అర్హులే. కానీ కొన్ని లక్ష్యాలు సాధించడం కోసం మార్పులు చేసుకున్నా, మనం వాటిని పూర్తి స్థాయిలో పాటించలేకపోవచ్చు. అలాంటప్పుడు మనకు చేతకాదు, నియంత్రణ లేదు.. ఇలా అనుకోకుండా, ఎదుటి వారి పట్ల చూపినట్టే మన పట్ల మనం కూడా సహానుభూతి చూపించుకోవచ్చు. అలా చేయడం వల్ల మరింత బలంగా తయారవుతాం.

# కానుకుంట గుమ్మడిదల ప్రధాన రహదారి గుంతలను పూడ్చివేసి నూతన రహదారిని నిర్మించాలి...

**రహదారి గుండా నిత్యం ప్రయాణికుల ప్రమాదాలు పట్టించుకోని పాలకులు..**

**సిపి(ఐ)ఎం పార్టీ మండల కార్యదర్శి కె రవీందర్...**







సత్యమేవ జయతే – గుమ్మడిదలకానుకుంట గుమ్మడిదల ప్రధాన రహదారి గుంతల మయమైన పాలకులు పట్టించుకోవడం లేదని సిపి(ఐ)ఎం పార్టీ మండల కార్యదర్శి కె రవీందర్ ఆధ్వర్యంలో గురువారం కానుకుంట చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన చేపట్టి తాహసిల్దార్ ఏం పరమేశం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కే రవీందర్ మాట్లాడుతూ.. గత రెండు మూడు సంవత్సరాల నుండి కానుకుంట గుమ్మడిదల ప్రధాన రహదారి గుంతల మయమై ప్రయాణికులు ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పటికీ ప్రస్తుత పాలకులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని రహదారి వెడల్పు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి కానుకుంట గుమ్మడిదల ప్రధాన రహదారిని కేంద్ర ప్రభుత్వ నిధులు వెచ్చించి పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. రోడ్డు గుంతలను పూడ్చి దానిపై రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలన్నారు. పాలకులు స్పందించలేని పక్షాన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు శ్రీధర్ రావు, బి హుస్సేన్,బి గోపాల్ రెడ్డి, ప్రభు, మరిగాని యాదగిరి, మల్లన్నగారి రమేష్, దొంతుల వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

**నాగారంలో హొటల్ మహిళ పై దాడి చేసిన రాస్నం గ్రామానికి చెందిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో జైదు పల్లి గ్రామాల్లో నిరసనలు చేసిన ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనసూయ...**




సత్య మే వ జయతే... వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం పరిధిలోని నాగారం గ్రామంలో13/08/25 రోజు సాయంత్రం 4గంటలు హొటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని హొటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై మారణాయుధాలతో దాడిచేసి పంపేందుకు ప్రయత్నించిన రాస్నం గంజాయి నిందితులపై హత్యాయత్నం కేసులు పెట్టి అరెస్టులు చెయ్యాలి ఐద్వా మహిళా సంఘం నాయకులు డిమాండ్ నాగారం గ్రామంలో హొటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని బూతులు తిట్టి భారతమ్మ దాడి చేస్తుండగా అడ్డుపోయిన భర్త అంజిలయ్య పై కర్రలతో రాళ్లతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించిన రాస్నం గ్రామానికి చెందిన గంజాయి అమ్ముకునే వ్యక్తులు అనంతయ్య, బాలరాజు వీరి అనుచరులు 20మంది దాడిచేశారు. గ్రామస్తులు ఇరువురికి సర్ది చెప్పిన వినకుండా పైగా వారి అనుచరులకు ఫోన్ చేసి కార్లపై బైకులపై పిలిపించి 2వా సారి 20మందికి పైన వచి దాడి చేస్తుండగా అడ్డుపోయిన గ్రామస్తులపై కూడా మారణాయుధాలతో కట్టెలతో ఇనుప రాడ్లతో కొడుతూ చంపేందుకు ప్రయత్నించారు. గ్రామస్తులు అనేకమంది గాయాలపాలు అయినారు. ధరూర్ పోలీసులకు పిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదు. 9రోజులుగా నిందితులంకోసం గాలిస్తున్నాము అందరూ దొరికిన తరువాత కేసులు నమోదు చేస్తాము. అంటూ కాలయాపన చేస్తున్న పోలీసుల పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి జిల్లా %ంజూ% కు పిర్యాదు చేశాము. అరెస్టు చేయకుండా నిరక్షం చేస్తున్నారు.గంజాయి అమ్ముకునే వ్యక్తులు హొటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై దాడిచేసిన నిందితులపై హత్యాయత్నం కేసులు, మహిళను అవమానించి దాడి చేసినందుకు కేసులు పెట్టి వెంటనే అరెస్టు చెయ్యాలి జైలుకు పంపాలని, లేనిచో ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘూ%శీ% నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు లేనిచో జిల్లా ఎస్పీ ఆఫీస్ ముందు ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరహార దీక్షలు దిగుతున్నారు ఈ నిరసన కార్యక్రమంలో పీటల లక్ష్మి శాంతమ్మ %ఎ%.వెంకటమ్మ పర్వతమ అనురాధ లక్ష్మీ %స్త్ర% లక్ష్మి ఇందిరమ్మ బి వెంకటమ్మ మ%శీ% కిష్టం శాంతమ్మ పాల్గొన్నారు..

## తాండూర్ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన మున్సిపల్ నూతన కమీషనర్....



సత్యమేవ జయతే... వికారాబాద్ జిల్లా..తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని తాండూర్ మున్సిపల్ కమీషనర్ మర్యాద పూర్వకంగా కలిశారు. మున్సిపల్లో ఉన్న సమస్య లపై. ఎమ్మెల్యే దృష్టికి మున్సిపల్ కమీషనర్ యాదగిరి. తీసుకొని పోయారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి ఎమ్మెల్యే తాండూర్ మనోహర్ రెడ్డి కమిషనర్ కు తెలిపారు..

## సీఎం అర్ ఎఫ్ పేదలకు వరం..తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..ముఖ్యమంత్రి సహాయనిది కింద ఎల్ ఒ సి అందజేశారు ఎమ్మెల్యేమనోహర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలను అన్ని విధాలుగా ఆపదలో ఉన్న వారిని భరోసా ఇస్తున్నారు. అన్ని వారు తెలిపారు.

## విహారయాత్ర చేయాలనుకునే ప్రయాణికులకు శుభవార్త తెలిపిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ. వై సుఖేందర్ రెడ్డి..




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ జిల్లా పరిగి డిపో నుండి నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాలు అయినా బుద్ధవనం, మ్యూజియం, ఎత్తిపోతల, శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి టెంపుల్ కు విహారయాత్ర చేయాలనుకునే వారికి పరిగి నుండి ఆదివారం 24.08.2025. నాడు ఉదయం 5.30 గంటలకు పరిగి నుండి ప్రారంభమై 10.00 గంటలకు నాగార్జున సాగర్ డ్యామ్ చేరుకొని బుద్ధవనం, మ్యూజియం, ఎత్తిపోతల, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి టెంపుల్ మాచర్ల.దర్శించుకుంటూ తిరిగి 17.00 బయలుదేరి పరిగి 21.30 రావడం జరుగుతుంది.

30 మంది ప్రయాణికులు ఉంటే బస్సును మీరు వుండే కాలనీకి లేదా మీ గ్రామానికి పంపించడం జరుగుతుంది. అడ్వాన్స్ బుకింగ్, మరిన్ని వివరాలకు 949021564894403139177569065644 సంప్రదించగలరు.కావున ఇట్టి అవకాశాన్ని వినియోగించుకుని విహారయాత్రకు మీరు మీ కుటుంబముతో బంధు మిత్రులతో కలిసి వెళ్లి రావాల్సిందిగా కోరుకుంటున్నాను..

## మద్యం దుకాణాల టెండర్లకు నోటిఫికేషన్..!

**- భారీగా పెరిగిన దరఖాస్తు ఫీజు..!**




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో వైన్స్ షాపు టెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాలకు గానూ లైసెన్సుదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఆబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్సుల గడువు నవంబర్ 30వ తేదీతో ముగియనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటు కావల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్త లైసెన్సులను లాటరీ ద్వారా ఎంపిక చేసేందుకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. అప్లికేషన్ రుసుము 3 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్‌గా నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లాల వారీగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చేందుకు సన్నిహాలు చేస్తోంది. 2025–2027 సంవత్సరానికి వైన్స్ షాప్ టెండర్ల కు నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం.. ఈసారి లైసెన్స్ దరఖాస్తు ఫీజును అమాంతం పెంచేసింది. గతంలో రూ. 2 లక్షలు ఉన్న దరఖాస్తు రుసుమును ఏకంగా లక్ష రూపాయలు పెంచి రూ. 3 లక్షలు చేసింది. ఫిక్స్‌డ్ షాప్ టాక్స ఆధారంగా లాటరీ పద్ధతిలో వైన్ షాపులను కేటయించనున్నారు. దరఖాస్తు దాఖలులో ఎలాంటి పరిమితులు లేవు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చు. లైసెన్స్ కాల పరిమితిలో ఎలాంటి మార్పు లేదు. డిసెంబర్ 1, 2025 నుంచి నవంబర్ 30, 2027 వరకు మాత్రమే నిర్ణయించారు. ఇకసారి మద్యం షాపు కేటాయింపుల్లో 30 రిజర్వేషన్లకు కేటాయించారు. గౌడ్స్ సామాజిక వర్గానికి 15 శాతం, షెడ్యూల్ కులాల సామాజిక వర్గాలనికి 10 శాతం, షెడ్యూల్ తెగల సమాజిక వర్గానికి 5 శాతం వైన్స్ షాపులను కేటాయించనున్నారు. టెండర్ల ప్రక్రియల్లో పాల్గొనేందుకు భాగస్వామ్య సంస్థలకు, కంపెనీలకు సైతం అవకాశం కల్పించారు. ఈసారి లైసెన్స్ ఫీజులో ఎలాంటి మార్పులు చేయలేదు. ఎంపికైన లైసెన్స్‌దారులు 6 స్లాబుల ద్వారా లైసెన్స్ ఫీజు చెల్లుకునేందుకు వీలు కల్పించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈసారి కూడా మద్యం దుకాణాల లైసెన్స్ జారీకి సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో మద్యం వ్యాపారం లాభాల పంటగా భావిస్తుంటారు. అందుకే.. ఏటికేడు ఈ వ్యాపారం వైపు చొరవ చూపేవారి సంఖ్య పెరుగుతోంది. కాగా, వైన్స్ షాపు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన తుది తేదీలను ప్రకటించాల్సి ఉంది.

## అందుకే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తోంది: సీఎండీ



: విద్యుత్ షాక్ ఘటనలు సెంట్రల్ హైదరాబాద్ పరిధిలోనే చోటు చేసుకుంటున్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో ఏడుగురు చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో సీఎండీ ముషారఫ్ అలీ మాట్లాడుతూ.. టీవీ కేబుల్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ రెగ్యులర్‌గా కరెంట్ వైర్లకు దగ్గరగా పెట్టడంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తే.. ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ అంశంపై గ్రేటర్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్స్‌తో చాల సార్లు సమావేశం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా వాళ్ళు మారడం లేదన్నారు.అందువల్లే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. టీజీఎస్పీడీసీఎల్ సూచించిన ప్రమాణాల ప్రకారం కేబుల్ వైర్లు, సర్వీస్ ప్రొవైడర్లను వాడడం లేదన్నారు. ప్రస్తుతం వర్ష కాలంలో సాధ్యమైనంత వరకు జాగ్రత్తగా ఉండాలంటూ నగర వాసులకు ఆయన కీలక సూచన చేశారు. కేబుల్స్ కట్ చేయడం వల్ల ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం చూడాలని ఇప్పటికే కేబుల్స్ ఆపరేటర్స్‌కు సూచించామన్నారు. అయితే కేబుల్స్ కట్ చేయడంపై తెలంగాణ హైకోర్టు కొన్ని కీలక సూచనలు చేసింది.. ఆ క్రమంలో కోర్టు వివరణ ఇచ్చిన తర్వాత.. తదుపరి యాక్షన్ ఉంటుందని సీఎండీ ముషారఫ్ అలీ వెల్లడించారు.కృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్‌లోని రామాంతాపుర్‌లో భక్తులు యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో కరెంట్ షాక్ తగిలి ఆరుగురు యువకులు మరణించారు. అలాగే మరో ప్రాంతాల్లో కరెంట్ షాక్ తగిలి మరో ఇద్దరు మరణించారు. అలాగే వినాయకుడి విగ్రహం తీసుకు వెళ్తూ మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాలకు ఉన్న ఇంటర్నెట్ కేబుళ్లను తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించింది. దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించారు. దీంతో ప్రభుత్వ చర్యలను కేబుల్ ఆపరేటర్లు ఖండించారు. ఆ క్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీతో కేబుల్ ఆపరేటర్లు బుధవారం సమావేశమయ్యారు. వీరి మధ్య జరిగిన చర్చలు సఫలమైనట్లు వార్త కథనాలు వెల్లడించిన విషయం విదితమే..

## అభివృద్ధి, సంక్షేమమే.. కాంగ్రెస్ లక్ష్యం



ఖమ్మం: కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కారణం రాష్ట్ర ప్రజల ఫలితమే అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆయన ఇవాళ(గురువారం) తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చొప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే.. ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతును రాజు చేసే పనిలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుటుందని వివరించారు. ధరణిని ఎత్తివేసి, భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజలే అండగా ఉన్నారని పొంగులేటి హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సత్యమేవ జయతే



## ప్రజల వద్దకే సమస్యల పరిష్కరమ్ : అధ్యక్షుడు చెన్నీ బాబు



సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్లరాజన్న సిరిసిల్ల : బుధవారం నాడు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో
పట్టిన అధ్యక్షుడు చేన్నీ బాబు ఆధ్వర్యంలో 9వ వార్డులో ప్రతి గడపగడపకు తిరుగుతూ వార్డులోని సమస్యల గురించి ఆరా తీస్తూ ప్రతి ఒక్కరిని వార్డులో గల సమస్యల గురించి తెలుసుకోవడం జరుగుతుంది,
మరియు గ్రామపంచాయతీ ఈవో ప్రవీణ్ కుమార్ గారితో వార్డులోని సమస్యల గురించి వివరిస్తూ తక్షణమే గడ్డి నివారణకు గడ్డి మందు,దోమల మందు స్ప్రే చేయాలని సూచించడం జరిగింది ఈవో గారు మాట్లాడుతూ తక్షణమే ఈ రోజు డ్రైనేజీ గాని దోమల మందు గాని గడ్డి నివారణ మందు గాని స్ప్రే చేయించి పనులు చేపిస్తానని చెప్పడం జరిగింది, మరియు ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులను త్వరగా ఇండ్లను పూర్తి చేసుకోవాలని సూచించడం జరిగింది.
మరియు ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారులు,
బుర్కా రేవతి భర్త సత్యనారాయణ,
లింగాల శ్యామల భర్త చంద్రయ్య ఇంటి కడప ప్రతిష్ట కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లడం జరిగింది,
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి జిల్లా కార్యదర్శులు పందిర్ల లింగం గౌడ్ వంగ గిరిధర్ రెడ్డి మండల అధికార ప్రతినిధి పందిర్ల శ్రీనివాస్ గౌడ్ నాయకులు శ్రీపాల్ రెడ్డి సాయి రెడ్డి సంతోష్ గౌడ్ మండే శ్రీనివాస్ యాదవ్ పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ లు ప్రతి ఇంటికి తిరుగుతూ సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. మీ బీపేట రాజ్ కుమార్ ఎల్లారెడ్డిపేట మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్.



మాజీ ప్రధానమంత్రి దివంగత నేత శ్రీ రాజీవ్ గాంధీ జయంతి గారి (సద్భావన దివస్) సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు ఢిల్లీలోని వీర్ భూమి వద్ద పుష్పాంజలులు ఉంచి నివాళులర్పించారు.– ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం గారు మాట్లాడుతూ.. సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాజీవ్ గాంధీ గారు తక్కువ కాలం ప్రధానిగా పనిచేసినా, భారతదేశాన్ని ఆధునిక దిశలో నడిపించేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలకు, సమాచార సాంకేతికత విస్తరణకు, యువతకు కొత్త అవకాశాలు కల్పించడానికి రాజీవ్ గాంధీ గారు వేసిన పునాదుల వల్లే నేటి భారతదేశం ఒక శక్తివంతమైన, ఆధునిక దేశంగా ఎదిగిందని గుర్తుచేశారు. అభివృద్ధి, సమానత్వం, సద్భావనతో కూడిన సమాజం రాజీవ్ గాంధీ కల అని, ఆ కలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## ఓరి దేవుడో.. మొన్న విశాఖపట్నం ఇప్పుడు బెజవాడలో బయట ఫుడ్ తింటున్నారా..? మీరు హాస్పిటల్ పాలే



సత్యమేవ జయతే – విజయవాడవిజయవాడ : బెజవాడలో ఔట్‌సైడ్ ఫుడ్ తయారీపై నిఘా పెరిగింది. మొన్న విశాఖపట్నం ఎప్పుడు విజయవాడ నగర వ్యాప్తంగా లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్లు జాయింట్ ఆపరేషన్ నిర్వహించాయి. మొత్తం 20 బృందాలుగా విడిపోయి విజయవాడ నలుమూలలా హోటల్స్, రెస్టారెంట్స్, బేకరీలు, స్వీట్‌షాపులపై ఆకస్మిక తనిఖీలు జరిపారు. లోపలికెళ్లగానే కిచెన్‌లన్నీ కంపు కొడుతూ చెత్తకుండీల్ని తలపిస్తూ భయానకంగా కనిపించాయి.
– పాడైపోకుండా ఫ్రిజ్‌లో పెట్టే పదార్థాలు కూడా బైటికి తీస్తే నీరుగారుతూ కుళ్లిపోయి కనిపించాయి.
ఆహారాల తయారీలో వాడుతున్న కలర్స్ ఏంటి, మిగతా ఇన్‌గ్రేడియంట్స్ ఏంటి ఆరా తీశారు అధికారులు. కాలం చెల్లిన పదార్థాల్ని సీజ్ చేశారు. ఇక్కడ అధికశాతం ఆహార పదార్థాలు పూర్తిగా పాడై, తినడానికి అస్సలు వీల్లేనివే. బ్రెడ్లు, సలాడ్‌లు, మాంసాహార పదార్థాలు.. ఏది పట్టుకున్నా మురికి కంపు కొట్టడాన్ని చూసి షాకయ్యారు అధికారులు.
కొన్ని హోటల్స్ ఐతే కనీస అనుమతులే లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. రెండుమూడురోజుల కిందట వండిన పదార్థాల్ని కూడా కస్టమర్లకు వడ్డిస్తున్నట్టు తేల్చారు. ఒక రెస్టారెంట్‌లో క్వింటాలు దాకా వేస్ట్ ఫుడ్ అమ్మకానికి పెట్టేశారు. వీటి మీద ఎప్పుడు తయారు చేశారు, ఎప్పటివరకు అమ్ముకోవచ్చు అనే లేబుల్సే లేవు. కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ పూర్ణచంద్రరావు తెలిపారు.

## "శంకర్‌పల్లిలో తీవ్ర దుర్గంధం"

### "శంకర్‌పల్లిలో తీవ్ర దుర్గంధం"

### - "ఇచ్చట చెత్త వేయరాదు' బోర్డు ఉన్నప్పటికీ, చెత్త వదిలే అలవాటు కొనసాగుతూ శంకర్‌పల్లి టు చేవెళ్ల రోడ్ ప్రాంతంలో తీవ్ర దుర్గంధం వ్యాప్తి"



సత్యమేవ జయతే – శంకర్‌పల్లిశంకర్‌పల్లి : శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శంకర్‌పల్లి టు చేవెళ్ల రోడ్‌లోని ఒక ప్రధాన రహదారి వద్ద చెత్త వేయడం ఇబ్బంది సృష్టిస్తోంది. ముత్తూట్ ఫైనాన్స్ మరియు పల్లవి హోటల్ పక్కన, శ్రీ రాజరాజేశ్వరి ఫర్టిలైజర్స్ ముందర ఉన్న ఈ ప్రాంతంలో "ఇచ్చట చెత్త వేయరాదు" అని స్పష్టంగా సూచించిన బోర్డు ఉండగా కూడా, ప్రజలు చెత్త వదిలే అలవాటు కొనసాగిస్తున్నారు.
ప్రస్తుతం, ఈ స్థలం కార్పొరేట్, వ్యాపార, రహదారి ప్రదేశంగా ఉన్నప్పటికీ, చెత్త చేరిక కారణంగా తీవ్రమైన కాలుష్యం ఏర్పడింది. ఇది పర్యావరణానికి మాత్రమే కాక, స్థానిక ప్రజలకు అనేక రకాల రోగాల హాని కలిగించే స్థలంగా మారింది.
స్థానికులు, మున్సిపాలిటీ అధికారులను తగిన చర్యలు తీసుకోవాలని, సక్రమ శుభ్రత పాటించాలని కోరుతున్నారు. అధికారులు ప్రవేశద్వారాలు, రహదారులు, చెత్తనిప్పు ప్రాంతాలపై కఠినమైన పర్యవేక్షణ తీసుకోవడం తగినదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జైలుకెళ్తే పదవి ఊస్ట్.. ప్రజాప్రతినిధులపై కేంద్రం కొత్త చట్టం

### - తీవ్రమైన కేసుల్లో అరెస్ట్ అయితే పదవి కోల్పోయేలా కొత్త బిల్లు
### - ప్రధాని, సీఎంలు, మంత్రులకు వర్తించనున్న నిబంధన
### - వరుసగా 30 రోజులు జైల్లో ఉంటే పదవి ఆటోమేటిక్‌గా రద్దు
### - కనీసం ఐదేళ్ల శిక్ష పడే కేసులకు ఈ చట్టం వర్తింపు
### - పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టనున్న హోం మంత్రి అమిత్ షా



సత్యమేవ జయతే – న్యూఢిల్లీ న్యూఢిల్లీ : తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లే ప్రజాప్రతినిధుల పదవులకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు ఎవరైనా సరే.. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులు జైల్లో ఉంటే, వారి పదవి వాటంతట అదే రద్దయ్యేలా కొత్త బిల్లును రూపొందించింది. ఈ కీలక బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.
ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం, ఒక ప్రజాప్రతినిధి కోర్టులో దోషిగా తేలితేనే పదవిని కోల్పోతారు. అయితే, ప్రతిపాదిత కొత్త చట్టం ప్రకారం కనీసం ఐదేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న కేసులో అరెస్ట్ అయి, వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే.. 31వ రోజున వారు స్వయంగా రాజీనామా చేయాలి లేదా వారి పదవి ఆటోమేటిక్‌గా రద్దవుతుంది. హత్య, భారీ అవినీతి వంటి తీవ్రమైన నేరాలు ఈ చట్టం పరిధిలోకి వస్తాయి.
ఈ చట్టం కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 75, 164, 239ఎఎ లకు సవరణలు చేయనున్నారు. గతేడాది ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన సీఎం అరవింద్ కేజ్రీవాల్, దాదాపు ఆరు నెలల పాటు జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరోధించేందుకే ఈ కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులు ప్రభుత్వ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా అరెస్ట్‌కు ముందే రాజీనామా చేస్తుంటారు.
ఈ బిల్లుతో పాటు, కేంద్రపాలిత ప్రాంతాల (సవరణ) బిల్లు 2025, జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు 2025లను కూడా సభ ముందుకు తీసుకురానున్నారు. ఈ బిల్లులను పార్లమెంటరీ కమిటీకి పంపే అవకాశం ఉంది. కాగా, ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ కొత్త చట్టంపై విపక్షాలు ఇంకా స్పందించలేదు. తమ వ్యూహాన్ని చర్చించేందుకు ఈ రోజు ఉదయం సమావేశం కావాలని నిర్ణయించాయి.

## దోమకొండ మండల కేంద్రానికి వచ్చిన స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



సత్యమేవ జయతే – కామారెడ్డి సత్యమేవ జయతే : బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చదువే ముఖ్యం అని చెప్పిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయ మార్గంలో నడుస్తూ గురుకులాల ప్రిన్సిపాల్ సెక్రెటరీ గా ఉన్నప్పుడు గురుకులల్లో చదివే పేద వర్గాల విద్యార్థుల కోసం నాణ్యమైన విద్య ను, పౌష్టికరమైన ఆహారంను అందించి ఉన్నత విద్యావంతులు అవడానికి కృషి చేసిన స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ గారు ఈరోజు దోమకొండ మండల కేంద్రానికి చెందిన స్వేరోస్ నెట్ వర్క్ వైస్ చైర్మన్ దేవరగట్టు "బాలప్రసాద్ వాళ్ళ అమ్మ చనిపోతే పరామర్శించటానికి వచ్చి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పటం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు. స్వేరోస్ చైర్మన్ మామిడాల ప్రవీణ్ కుమార్, దుర్గయ్య, స్వేరోస్ సభ్యులు బట్టెంకి బాల్ రాజు,లక్ష్మణ్, బొంద రాజ్ కుమార్, కర్రోళ్ల రాజు, స్వేరో కోర్ చైర్మన్ బాబు నాయక్, బట్ట రాములు,గంగాల రవీందర్,పాత రాము,మురళి, తమ్మడి రాజు, సాయితేజ, ప్రవీణ్,గజ్జెల రవీందర్ పాల్గొన్నారు.

## భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి ... నవాబ్ పేట్.ఎస్ ఐ పుండ్లిక్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.... బుధవారం నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ లో నవాబ్ పేట్ ఎస్సై జీ. పుండ్లిక్ మాట్లాడుతూ పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని,ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్సై గారు తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాల ఏర్పాటు సమాచారం ఆన్లైన్ లో పొందుపరిచి పోలీసుస్టేషన్ల లో సమాచారం ఇవ్వాలని అందుకోసం తమ తమ కంప్యూటర్ లు ,మొబైల్ ఫోన్స్ నందు ఆన్లైన్ అప్లై చేసుకోవాలి అని అన్నారు. వినాయక మండపాల నిర్వాహకులకు ఎస్సై గారు పలు సూచనలు చేయడం జరిగింది. మండపం ఏర్పాటు చేసే సమయం లో షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించి పలు జాగ్రతలు పాటించాలి.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి మరియు తమ పరిధిలోని పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ లు కల్గి ఉండాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు.గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్లు ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలి. నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపాలలో పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 112గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదుగణేష్ మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి నిమిత్తం https://policeportal.tspolice.gov.in/index.htmఈ లింకు ద్వారా సంప్రదించగలరు అని తెలిపినారు...

## సాగునీరు, త్రాగునీరు లక్ష్యంగా ప్రాజెక్టులు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి.

### పాలమూరు - రంగా రెడ్డి ప్రాజెక్టు డి పి అర్ సిద్ధం ..



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.గత బి అర్ ఎస్ ప్రభుత్వం పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్టును తుంగలో తొక్కి మన ప్రాంతానికి సాగునీరు తాగునీరూ రాకుండా చేసింది ..కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు స్థలం వద్ద అప్పుడు ఎంపీలుగా ఉన్నటువంటి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మరియు ఉత్తంకుమార్ రెడ్డి గారిని మరియు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని తీసుకువచ్చి పెద్ద ఎత్తున మీటింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఒత్తిడి తెచ్చే విధంగా పనిచేశామని గుర్తు చేశారు..అదేవిధంగా పలుమార్లు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉద్యమాలు చేశామని కానీ ఏ రోజు కూడా ఈ ప్రాంతానికి సాగునీరు ఇవ్వాలని త్రాగునీరు ఇవ్వాలని గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచన చేయలేదని కాబట్టే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి ఈ ప్రాంత ఎమ్మెల్యే లతో కలిసి పలు మార్లు నివేదించడం జరిగింది..దేవిధంగా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకువెళ్లి గత బడ్జెట్లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిధుల గురించి నిధులు కేటాయించడం జరిగింది.. ఫలితంగా ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి డీపీఅర్ సిద్ధం చేసిందని త్వరలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయని తెలిపారు..కేపీ లక్ష్మీదేవి వద్ద వారి రిజర్వాయర్ రాబోతుందని గుర్తు చేశారు..కాలువల ద్వారా భవిష్యత్తులో ఈ ప్రాంతానికి సాగునీరు అందించి త్రాగునీరు గురించి త్రిబుల్ ఆర్ రోడ్ కు అనుసంధానంగా మరియు కృష్ణ గోదావరి నదులను సంధానం చేసి ఈ ప్రాంతంలో గ్రావిటీ ద్వారా భవిష్యత్తులో వేరే ప్రాంతాలకు త్రాగునీరు సాగునీరు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి పనులు తొందరగా ప్రారంభం అయ్యేటట్టు చేస్తామని తెలిపారు..అదే విధంగా పరిగి నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు ఏర్పాటే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు...రాబోయే రోజులో ప్రతి గ్రామానికి బీటీ
రోడ్డు వేస్తామని తెలిపారు..అదేవిధంగా ఈ రోజు 26 కోట్ల తో నిర్మించే ఆసుపత్రి భవన నిర్మాణాన్నికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి.తాత్కాలిక తహసిల్దార్ కార్యాలయము కలెక్టర్ మరియు జిల్లా ఎస్ పి తో కలిసి ప్రారంభించడం జరిగింది...పరిగి ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించిన స్థలం మరియు పనులను కలెక్టర్ గారితో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే అదేవిధంగా పరిగి నుండి శాద్నగర్ వరకు రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయని చెట్లు మరియు మిషన్ భగీరథ పైపు లైన్లు తొలగించడం ప్రక్కకు జరపడం జరుగుతుందని తెలిపారు.ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు....పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా పరిగి ఎమ్మెల్యే %ం%
డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకుని, యువతకు ప్రేరణగా నిలిచిన నాయకుడిగా గుర్తు చేసుకున్నారు..

## పెబ్బేరు నగర ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నిక




1అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేరు నగర శాఖ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కన్వీనర్ శ్రీ అర్జున్ సాతర్ల గారు ముఖ్య అతిథిగా పాల్గొని, నూతనంగా ఎన్నుకున్న నగర కార్యవర్గాన్ని ప్రకటించారుఈ సందర్భంగా శివ గారిని పెబ్బేరు నగర కార్యదర్శిగా అధికారికంగా ప్రకటించడం జరిగింది. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ శివ మాట్లాడుతూ

నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా శాఖ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ, విద్యార్థుల్లో జాతీయత భావనను బలపరిచేలా కృషి చేస్తాను. క్రమశిక్షణ, సేవా దృక్పథంతో విద్యార్థుల సేవలో నిరంతరం పనిచేస్తాను" అని తెలిపారు.ఈ కార్యవర్గంలో ఇతరులు నగర సంయుక్త కార్యదర్శులు ఓంకార్,అరుణ, జ్యోతి, విజయంద్రనగర ఉపాధ్యక్షులు: అఫ్రీద్, లహరి, భావనతదితర విభాగాల్లోనూ నాయకులను ఎన్నుకోవడం జరిగిందిఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ విద్యార్థి సంక్షేమం కోసం నిరంతరం సేవ చేసే, సమాజ మార్పుకు తోడ్పడే నాయకత్వాన్ని ఏబీవీపీ ఎదుగుతోంది. పెబ్బేరు శాఖ నుంచి వస్తున్న ఈ నూతన నాయకత్వ బృందం విద్యార్థి హక్కుల కోసం పోరాడుతుందనే నమ్మకం ఉంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనేకమంది కార్యకర్తలు, విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

### పోలీసులు లాఠీచార్జి అనేది అసత్య ప్రచారం..

యూరియా కొరతతో ఫర్టిలైజర్ షాప్ లవద్ద రైతుల సౌకర్యార్థం బందోబస్తులో భాగంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ ల పై లాటీ ఛార్జ్ అంటూ వస్తున్న అసత్యపు ప్రచారాలు నమ్మొద్దు అని నర్సింహాల పేట పోలీస్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు..నర్సింహులపేట మండల కేంద్రంలోని భారతీ ఫెర్టిలైజర్ షాప్ లవద్ద రైతులకు యూరియా కూపన్లు ఇస్తున్నారని,ఒక్కసారిగా గుంపులుగా వెళ్లడంతో.తొక్కిసలాట జరిగే ప్రమాదం ఉందని పోలీసులకు సమాచారం అందడంతో.. ఫెర్టిలైజర్ షాప్ వద్దకు చేరుకున్న పోలీసులు షాప్ షట్టర్ క్రిందికి లాగి అక్కడున్న రైతులను క్యూ పద్ధతిలో పంపించి అందుబాటులో ఉన్న కూపన్లను అందించడం జరిగింది అని వివరణ ఇచ్చారు పోలీసులు ఎవరిపై కూడా లాఠీచార్జ్ చేయలేదు అక్కడున్న పరిస్థితిని అదుపు చేయడం జరిగింది అన్నారు

## పీయార్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



పెన్షన్ విద్రోహదినం సందర్భంగా పీయార్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు వసంతపురం రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ నాయిని విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల వనరుల కేంద్రంలో భోజన విరామ సమయంలో ముఖ్యఅతిథులు,యూనియన్ బాధ్యుల చేతుల మీదుగా చలో హైదరాబాద్ మహాధర్నా పోస్టర్ను ఘనంగా ఘనంగా ఆవిష్కరించార ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరంగాపూర్ మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్రం గౌడ్ హాజరయ్యారు.సీపీఎస్ అంతం పీయార్టీయు టీఎస్ పంథం వసంతపురం రాజ ఇట్టి సందర్భంగా పీయార్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు వసంతపురం రాజు మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు యూనియన్ ఆధ్వర్యంలో వేలాదిమందితో శాంతియుతంగా మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇట్టి మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ స్వచ్ఛందంగా సీఎల్ పెట్టుకొని హాజరుకావాలని పేర్కొన్నారు.

ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ రామచంద్రయ్య శివశంకర్ యాదవ్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ నాగేశ్వర్ రెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జయంత్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు శ్రీ నరేష్ , శ్రీ సుధాకర్ మండల కార్యవర్గ సభ్యులు శ్రీ దామోదర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మోజెస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల లెక్చరర్లు, జూనియర్ అసిస్టెంట్లు మరియు ప్రాథమిక కార్యకర్తలు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

## రైతులకు యూరియా బస్తాల పంపిణీ



దంతాలపల్లి మండలం కేంద్రంలో మండల తహసిల్దార్ మండల, వ్యవసాయ అధికారి మరియు ఎస్సై వారి ఆధ్వర్యంలో, దంతాలపల్లి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్ద యూరియా పంపిణీ చేశారు. 30 మెట్రిక్ టన్నుల యూరియాను ప్రశాంతమైన వాతావరణంలో రైతులకు పంపిణీ చేశామన్నారు. ఈ ఖరీఫ్ కాలానికి గాను సరిపోయే యూరియా అందుబాటులోకి రానుందని. కావున రైతులెవరు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సునీల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వాహిని, మండల ఎస్సై పి .రాజు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరులో ఘనంగా మహా సుదర్శన

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం మహబూబాబాద్ అధ్యక్షులు కృష్ణమాచార్యుల అధ్యక్షతన ఘనంగా చేసారు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ బాగుండాలని లోక కళ్యాణార్థం, జిల్లా లోని అర్చక మహాశయులు, అందరు కలిసి అంగ రంగ వైభవ%శీ% గా మహా సుదర్శన యాగం సందర్బంగా కోరారు మరియు తధనంతరం అర్చక ఆత్మీయ సమ్మేళనం చేసారు అర్చక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి డిఎన్ అర్చకులు మరియు ధూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన పోలంపల్లి రమణ శర్మను మహబూబాబాద్ ధూప దీప నైవేద్య అర్చక సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినట్లు నిర్వాహకులు తెలిపారు. తనపై నమ్మకం తో తనకు వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యత ను అప్పగించిన పెద్దలకు పోలేం పల్లి రమణ శర్మ కృతజ్ఞతలు తెలియ చేసారు. ఇచ్చిన బాధ్యత ను మనసా, వాచా కర్మణా నీవహిస్తానని అన్నారు



## తెలంగాణ గ్రామీణాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలి -మంత్రి సీతక్క విజ్ఞప్తి

:కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ సచివాలయం నుండి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలు సజావుగా జరుగుతోందని, కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని అన్నారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజనలో భాగంగా కేంద్రం కేటాయించిన రూ.368.7 కోట్లలో ఇప్పటివరకు రూ.129.64 కోట్లు (35%) వినియోగించామని, మిగిలిన నిధులను నవంబర్ లోపు పూర్తిగా ఖర్చు చేస్తామని తెలిపారు. దక్కన్ పీఠభూమి నేలల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, ఈ పథకానికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు.

మంత్రి సీతక్క విజ్ఞప్తికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. వచ్చే సెప్టెంబర్ 4, 5 తేదీల్లో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి మంత్రుల "చింతన్ శివిర్" జరుగనుందని, అందులో తెలంగాణ అవసరాలపై ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో అమలవుతున్న వినూత్న పథకాలను ఆ వేదికపై ప్రదర్శించాలని సూచించారు.

అలాగే గ్రామీణ మహిళల ఆర్థిక బలోపేతం కోసం కేంద్రం నుంచి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందనకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.




## వృద్ధులకు చట్టాలు అండగా ఉన్నాయి -జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.

.వయోవృద్ధులకు చట్టాలు అండగా ఉన్నాయి జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గోవింద్ సెంటర్ నందుగల పెన్షన్ భవన్ నందు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోన్యాయ చైతన్య సదస్సు ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమానికి జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి కొడుకులు, కూతుర్లు, సంరక్షణ అందించకపోవడం వలన వయో వృద్ధులైన తల్లిదండ్రులు నిరాధారణకు గురవుతున్నారని అన్నారు ఆస్తులు పంచుకుంటున్నారే గాని వారికి ప్రేమను, సంరక్షణను అందించలేకపోతున్నారని అన్నారు నిరాధారణకు గురైన వయోవృద్ధులకు చట్టాలు రూపొందించబడ్డాయని, జిల్లా కలెక్టర్ కు సబ్ కలెక్టర్కు అర్జీ పెట్టుకున్నట్లయితే ఎంక్వైరీ నిర్వహించి అట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటారని, అంతేకాకుండా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను గాని మండల న్యాయ సేవ అధికార సంస్థను గాని, ఆశ్రయించినట్లయితే ఎటువంటి రుసుం లేకుండా అన్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు, సెక్షన్ 144 భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ ద్వారా మనోవర్తి పొందవచ్చు అని తెలిపినారు.. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దాసరి స్వామి దాసు, తదితరులు పాల్గొన్నారు




## విజయ వంతంగా లాభాలు బాటలో ప్రత్యామ్నాయ పంటల సాగు

**-గడప గడపకు ఆయిల్ పామ్ సాగు**

**-ఒక ఎకరానికి లక్షన్నర కు పైగా ఆదాయం %-**

**%నెలనెలా స్థిరమైన ఆదాయం,ఆయిల్ పామ్ తోనే సాధ్యం**

గురువారం ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామాన్ని సందర్శించారు గ్రామానికి చెందిన రూపిరెడ్డి గోపాలరెడ్డి యొక్క వ్యవసాయ క్షేత్రాన్ని అధికారులతో పరిశీలించారు. రూపిరెడ్డి గోపాలరెడ్డి అనే రైతు సాంప్రదాయ పంటలకు భిన్నంగా తనుకున్న మొత్తం ఆరు ఎకరాలు వ్యవసాయ భూమి లో 6 ఎకరాల విస్తీర్ణంలో పామ్ ఆయిల్ పంట సాగు చేసారు అన్నారురికార్డ్ స్థాయిలో మూడున్నర సంవత్సరాల్లోనే ఒక ఎకరానికి 10 (పది) టన్నులు, చొప్పున మొత్తం 60( అరవై ) టన్నులు దిగుబడి సాధించి జిల్లా లో ఆదర్శం గా నిలిచారు అన్నారు ఆయిల్ పామ్ సాగు తో స్థిరమైన ఆదాయము పొందుతూ, సాఫ్ట్వేర్ ఉద్యోగి జీతం వలె ఆదాయం పొందుతున్నారన్నారని తెలిపారు. ఎకరానికి లక్షన్నర ఆదాయం గడిస్తున్నారని అన్నారు. బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ సిహెచ్. నరేష్, మండల వ్యవసాయ అధికారి యాష్మిన్, క్షేత్రస్థాయి అధికారులు పి .నర్మద, ఏ.రాజ్ కుమార్, విజయపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ నుండి వీడి బిఆర్ఎస్‌లోకి చేరికలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో



కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ఎస్ పార్టీలో చేరిన కొడకండ్ల మండల బి ఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సుమారు వందమందికి పైగా టిఆర్ఎస్ లో చేరినారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా కనీసం రైతులకు యూరియా అందించలేని పరిస్థితిలో ఉన్నది రానున్న రోజులలో స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు దూరం చేయడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో కొడకండ్ల ఎంపీటీసీ పరిధి విజయలక్ష్మి అమరేందర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ కోల రామ్మూర్తి నిధి మల్లయ్య కోటగిరి కుమారస్వామి సుధాకర్ మహేష్ మాజీ యూత్ అధ్యక్షుడు కోల్పాక నరేష్ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ ఎల్లమ్మ బచ్చల వెంకటయ్య గంగారపయ్య జంపాల వెంకన్న కోట శ్రీను పల్లె రంగయ్య వెంకటయ్య ధరావత్ బాలు శివ శ్రీను రేగుల ఏడు నూతల చెరువు తండా నర్సింగాపురం పెద్దబాయి తండా గ్రామాలకు సంబంధించిన నాయకులను టిఆర్ఎస్ పార్టీ కరువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా పాల్గొన్నారు

## ఇప్పుడు పోస్టల్ సేవలు మరింత స్మార్ట్.. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ప్రారంభం

ఒకప్పుడు కేవలం ఉత్తరాలకే పరిమితమైన పోస్టాఫీసులు తర్వాత రకరకాల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది కేంద్రం. ఇప్పుడు మరింత స్మార్ట్‌గా మారబోతున్నాయి. కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెడుతూ సులభతరమైన సేవలు ప్రారంభిస్తోంది..%ఇప్పుడు పోస్టాఫీసు సేవలు మరింత వేగవంతం కానున్నాయి. ఇండియా పోస్ట్ దేశవ్యాప్తంగా రూ.5,800 కోట్ల విలువైన అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ (%ూూా%)ని ప్రారంభించింది. ఈ కొత్త టెక్నాలజీ పార్శిల్స్, లెటర్‌ల రియల్ టైమ్ ట్రాకింగ్‌ను సాధ్యం చేస్తుంది. దీనితో ప్రజలు ఏ బ్యాంకు నుండైనా %ఖూ×% చెల్లింపులు చేయగలుగుతారు.మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మంగళవారం సోషల్ మీడియాలో ట్విట్ చేశారు. "ఇండియా పోస్ట్ తరపున దేశవ్యాప్తంగా అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీని ప్రారంభించడం నాకు చాలా సంతోషంగా ఉంది. భారతదేశ డిజిటల్ ప్రయాణంలో ఇది ఒక చారిత్రాత్మక అడుగు. రూ. 5,800 కోట్ల పెట్టుబడితో %ూూా% ఇండియా పోస్ట్‌ను ప్రపంచ స్థాయి పబ్లిక్ లాజిస్టిక్స్ సంస్థగా మారుస్తుంది." అని అన్నారు."%ూూా% అనేది పూర్తిగా స్వదేశీ వేదిక. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా దార్శనికత నుండి ప్రేరణ పొందింది. కొత్త సాంకేతికత రియల్-టైమ్ నిర్ణయాలు తీసుకోవడాన్ని సులభతరం చేస్తుందని, ఇ-కామర్స్ పరిధి పెరుగుతుందని, ఆటోమేషన్ కార్యాచరణ ఖర్చులను తగ్గిస్తుందని, అలాగే పౌరులు ఎక్కడైనా, ఎప్పుడైనా సేవలను పొందగలరని ఆయన అన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



:గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, పక్కా ప్రణాళిక రూట్ మ్యాప్ ద్వారా, గణేష్ మండపాల ఏర్పాటు విగ్రహాల ఎత్తు, తదితర అంశాలు, పరిశీలించాలని, శాంతి కమిటీలు , ఉత్సవ నిర్వహణ కమిటీ లతో ముందస్తు సమావేశాలు నిర్వహించి శాంతియుత వాతావరణంలో నవరాత్రులు జరుపుకునేలా కృషి చేయుటకు వారికి సూచించాలన్నారు, మండపాల ఏర్పాటులో విద్యుత్ సరఫరా, అగ్ని ప్రమాదాలు జరగకుండా, చర్యలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ద్వారా సంబంధిత నిమజ్జనం జరిగే చెరువుల వద్ద గజఈతగాళ్లను (స్విమర్స్ ) సిద్ధం చేయాలని, ప్రస్తుత వర్షాకాల నేపథ్యంలో చెరువులు అధిక స్థాయి నీటితో ఉన్నాయని చిన్న పిల్లలు ఈతరానివారు అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని, నిమజ్జనం వద్ద ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ప్రభుత్వ సూచించిన ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, మెడికల్ అండ్ హెల్త్, విద్యుత్, మత్స్యశాఖ, అగ్నిమాపక, రవాణా, ఫుడ్ సేఫ్టీ, ఎక్సైజ్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, రెవెన్యూ తదితర అన్ని విభాగాల వారీగా వారికి కేటాయించిన విధంగా పకడ్బందీ గా విధులు నిర్వహించి గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు, ఈ సమావేశంలో మహబూబాబాద్,తొర్రూర్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, సంబంధిత విభాగాల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, కలెక్టరేట్ సూపర్డెంట్ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత పై పలు మండలాల్లో కలక్టర్ సుడిగాలి తనిఖీ...

### కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా సీరియస్ చర్యలు ఉంటాయి

### రైతులు అవసరానికే యూరియా కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం మండలంలో ఫర్టిలైజర్ దుకాణాలను, పాలిటెక్నిక్, జిల్లా పరిషత్ ఉన్నత పతశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టాక్ నిలవలను రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని యూరియా గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, అన్నారు రైతులు ప్రస్తుత అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని,అన్నారు జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ రద్దీ కాకుండా.. ఉదయాన్నే షాప్ లను తెరవాలని...రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో సరిపడా యూరియా ఎప్పటికప్పుడు సరఫర అవుతోందని,రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదన్నారు. ఎవరైన కృత్రిమ కొరత సృష్టించాలని చేసిన, అధిక ధరలకు విక్రయించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఒక్కో రైతు వారీగా కొనుగోలు చేసిన వివరాలు రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని అన్నారు.అనంతరం కేసముద్రం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలను తనిఖీ చేసి కిచెన్ షెడ్, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన పరిశుభ్రమమైన వేడి వేడి ఆహార పదార్థాలను వడ్డించాలని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు టీచర్లు సులభమైన, అర్థవంతమైన పద్దతిలో పాటాలు నేర్పాలని అన్నారు. డోర్నకల్ మండలం లోని శ్రీ బాలాజీ ఫెర్టిలైజర్ దుకాణాన్ని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తనిఖీ చేసి షాపులోని నిల్వలను, రైతులు కొన్న రశీదులను పరిశీలించారు.ఈ తనిఖీ లో సంబందిత వ్యవసాయ అధికారులు, తహసిల్దార్ లు కళాశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి కారణం రాష్ట్ర ప్రజల ఫలితమే అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆయన ఇవాళ (గురువారం) తిరుమలాయపాలెం మండలంలో రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చోప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక పోయందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే.. ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతును రాజు చేసే పనిలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుటుందని వివరించారు. ధరణిని ఎత్తివేసి, భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజలే అండగా ఉన్నారని పొంగులేటి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే.. చూస్తున్నారు తప్ప ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే రైతులకు యూరియాను సరఫరా చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు..

# భద్రాద్రి కొత్తగూడెం ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ ఏర్పాటు



భద్రాద్రి జిల్లా కేంద్రమైన భద్రాద్రి కొత్తగూడెంలో ప్రెస్ క్లబ్ నిర్వహణ కమిటీ ఏర్పాటు అయింది. కొత్తగూడెం పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో ప్రింట్ మీడియా జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు అవశ్యకతపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కొనసాగించేలా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ క్లబ్ కార్యనిర్వహణ కమిటీహౌసమావేశం జరిగింది. ప్రెస్ క్లబ్ ఏర్పాటుపై ఇష్టాగోష్టి చర్చలు నడిచినా అనంతరం అందరి అభిప్రాయాలను సేకరించారు. అందరి ఏకాభిప్రాయం మేరకు ప్రెస్ క్లబ్ కార్యనిర్వహణకు ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు.హఈ కమిటీలో గౌరవ సలహాదారుడిగా సీనియర్ జర్నలిస్ట్హౌగాని శ్రీనివాస్, నిర్వాహణ కమిటీ సభ్యులుగాహౌమ్మంది ఉదయ్ కుమార్, పోతు రాజేందర్, బి శంకర్, దాసరి వెంకటేశ్వరరావు (డివి), మందహౌజేష్ కుమార్, ఎర్రహౌనాగేశ్వర్ (ఈశ్వర్)లను ఎంపిక చేశారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోహౌవిష్యత్తులో ప్రెస్ క్లబ్ నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా,హౌప్రెస్ క్లబ్ సభ్యత నమోదు, ప్రెస్ క్లబ్ నిర్వహణ, ప్రెస్ మీట్లు, రిపోర్టర్ల సంక్షేమంతో పాటు కార్యాచరణకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రెస్ క్లబ్ నిర్వహణకుహౌధ్యయనం చేసి నేటి పరిస్థితులకు అనుగుణంగా విధి విధానాలను రూపొంచడం జరుగుతుంది అన్నారు. ప్రస్తుతానికి జిల్లా కోర్టు సమీపంలోని ప్రెస్ క్లబ్ నుహౌక్షణమే పునరుద్ధరించి కమిటీ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశాలు జరిగెల చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ సమావేశంలో స్టాఫ్ రిపోర్టర్లు సతీష్,హౌృష్ణ గోవింద్,హౌగితపు వెంకటేశ్వర్లు, అప్పడి లక్ష్మణ్, హెచ్ సత్యనారాయణ(సతీష్), అశోక్, అరుణ్ కుమార్, నరసింహారావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, బాధ్యులు రెడ్డిమల్లహౌవీన్, తలారి రవి కుమార్, శివకుమార్, సీనియర్ రిపోర్టర్లు మోటమర్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ నిబంధనలు పాటిస్తూ, భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులు జరుపుకోవాలి

## దంతాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సూచనలు, సలహాలు



:ఎస్పీ, డి.ఎస్.పి, సీఐ తొర్రూరు వారు సూచించిన నిబంధనలను పాటిస్తూ, భక్తి శ్రద్దలతో గణేష్ నవ రాత్రులను జరుపుకోవాలని ఎస్సై నిర్వాహకులకు తెలిపారు.రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని దంతాలపల్లి మండల పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు సన్నద్ధం అవుతుండడంతో ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై ఎస్సై పలు సూచనలు చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనీసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉ ంటుందని. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసులకు ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్

%https://policeportal.tspolice.gov.in %ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని.దరఖాస్తు చేసుకున్న అనంతరం పోలీస్ స్టేషన్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని.

మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉ పయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలని. వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని. మండపాల్లో ఎట్టి పరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలని. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని.

గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలని.

గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం.

విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు అని.

మండపాల్లో ఏదైనాఅనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి అని. ఎస్సై నిర్వాహకులకు సూచించారు. ఇట్లు.

పి. రాజు , సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్, దంతాలపల్లి

### నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ నిర్మల

### యూరియా కోసం ఆందోళన చెందవద్దు అని నానో యూరియా పై అవగాహన కార్యక్రమం



నానో యూరియా వాడకంపై అధికారులు, డీలర్లు రైతులకు అవగాహన కల్పించాలి అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ నిర్మల అన్నారు. గురువారం కొత్తగూడ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్),వివిధ గ్రామాలలో ఫర్టిలైజర్ దుకాలను తనిఖీ చేసి రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దు అని నానో యూరియా పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ నిర్మల మాట్లాడుతూ...నానో యూరియా 500 ఎం ఎల్ బాటిల్ ఒక 45 కిలోల యూరియా బస్తా కి సమానమని, పనిచేసే సామర్థ్యం కూడా నానో యూరియాకు ఎక్కువగా ఉంటుందని ఇది చాలా సులువుగా చాలా రకాల పురుగుమందులు, నానో డీఏపీ, నానో యూరియా, నానో జింక్ తో కలిపి పిచికారి చేసుకోవచ్చని ఇది ధర కూడా యూరియా బస్తా కంటే తక్కువగానే ఉంటుందన్నారు. ఖర్చు కూడా ఆదా అవుతుందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల్లో పెద్ద ఎత్తున నానో యూరియా వాడకంపై శ్రద్ధ చూపేలా అవగాహన పెంచాలని డీలర్లకు, అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయం శాఖ అధికారి జక్కుల ఉదయ్ యాదవ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి స్టాండ్ దాత ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



తొర్రూరు మండలం నాంచారి మదూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రిబ్బన్ కటింగ్ కార్యక్రమం ఫౌండేషన్ తరపున ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి మెట్లను ఈరోజు ఓపెనింగ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తొర్రూరు మరియు మదూరు చెందిన నాయకులు సోషల్ మీడియా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

సత్యమేవ జయతే



## సమాజ మేలుకోల్పే శక్తి ఫోటోగ్రఫీకే

### శాసనమండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్

### ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం



సామాజిక ధృక్పథం ఉన్న ఫోటోలు సమాజాన్ని మేలుకొలుపుతాయని శాసనమండలి వైస్ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ..జర్నలిస్టులు ఎప్పుడూ ఒకరికి ఒకరు అండగా నిలుస్తారని అభినందించిన ఆయన, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి సీడీఎఫ్ నిధులు విడుదలైన వెంటనే మొట్టమొదటి కేటాయింపునే ప్రెస్ క్లబ్‌కే ఇస్తానని ప్రకటించగా సభలో హర్షధ్వానాలు మార్మోగాయి.గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు వేముల నాగరాజు మాట్లాడుతూ...35 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించటం,దేశంలోనే సభ్యులకు ఉచిత ఇన్సూరెన్స్ చేయించిన ఘనత,ఇప్పుడు ఫోటోగ్రాఫర్ల కోసం ప్రత్యేకంగా కాంటెస్ట్ నిర్వహించడం తమ కమిటీ గర్వకారణమన్నారు.క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య మాట్లాడుతూ %-% ఈసారి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఘనత ప్రస్తుత కమిటీదేనని, పారదర్శకంగా పనిచేస్తూ అభివృద్ధికి విజన్‌తో ముందుకు వెళు_న్నామని అన్నారు.

అనంతరం విజేతల ఘన సత్కారం నిర్వహించి

మొదటి బహుమతి (రూపాయలు 10,000/-) : “జీవనవైవిధ్యం” కాప్షన్ ఫోటోకు సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ పెద్దపల్లి వరప్రసాద్.రెండో బహుమతి (రూపాయలు 5,000/-) : “ఆపత్కాలం” కాప్షన్ ఫోటోకు ఎతెమాద్ దినపత్రిక ఫోటోగ్రాఫర్ షర్ఫొద్దిన్ మాషూక్,మూడో బహుమతి (రూపాయలు 3,000/-) :“ఆసరాసంబురం” కాప్షన్ ఫోటోకు నమస్తే తెలంగాణ ఫోటోగ్రాఫర్ మేరుగు ప్రతాప్.కన్సోలేషన్ బహుమతులు (రూపాయలు 2,000/- చొప్పున) %-% గోవర్ధనం వేణుగోపాల్ (సాక్షి), సంపెట సుధాకర్ (ఆంధ్రజ్యోతి), పాలకుర్తి మధు (ఆంధ్రజ్యోతి), వీరగోని హరీష్ (ఆంధ్రజ్యోతి), ఆవుల సంపత్ (ఈనాడు) అందుకున్నారు.పాల్గొన్న ప్రతి ఫోటో జర్నలిస్టుకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్, జ్ఞాపిక, శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, ఫోటో వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు సంపెట సుధాకర్, క్లబ్ కోశాధికారి బొల్లా అమర్, ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, అల్లం రాజేష్ వర్మ, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పాడికొట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీశ్, ఎండీ నయీంపాషా, కందుకూరి సంజీవ్, బలవారి విజయ్ రాజ్, పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, నల్లాల బుచ్చిరెడ్డి, బండారి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్‌వో చరిత్రలో సరికొత్త ఘనత..

### జూన్‌లో అదిరే రికార్డ్ నమోదు..

పీఎఫ్ అనేది ప్రతి ప్రైవేట్ ఉద్యోగికి ఒక వరం లాంటిది. అత్యవసర సమయాల్లో ఇది అద్భుతంగా ఉపయోగపడుతుంది. దాదాపు ప్రతి ఉద్యోగికి పీఎఫ్ ఉంటుంది. ఈ క్రమంలో గత నెలలో 2.18 మిలియన్ల ఉద్యోగులు కొత్తగా యాడ్ అయినట్లు ఈపీఎఫ్‌వో తెలిపింది. పేరోల్ డేటా ట్రాకింగ్ ప్రారంభమైనప్పటి నుండి నమోదైన అత్యధిక సంఖ్య.నాష్ఠుతీవ

%దేశంలో ఉద్యోగాల కల్పన రికార్డు స్థాయిలో పెరిగింది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన తాజా డేటా ప్రకారం.. జూన్ నెలలో 2.18 మిలియన్ల ఉద్యోగులు కొత్తగా యాడ్ అయ్యారు. ఇది ఏప్రిల్ 2018లో పే-రోల్ డేటా ట్రాకింగ్ ప్రారంభమైనప్పటి నుండి నమోదైన అత్యధిక సంఖ్య అని కార్మిక -ఉపాధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది మే 2025లో నమోదైన 2.01 మిలియన్ల ఉద్యోగుల కంటే 8.9శాతం ఎక్కువ. గత ఏడాది జూన్ 2024తో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో ఉద్యోగుల చేరిక 12.9 శాతం పెరిగింది. జూన్ 2025లో దాదాపు 1.06 మిలియన్ల కొత్త ఉద్యోగులు పీఎఫ్‌లో నమోదు చేసుకున్నారు. ఇది మే నెలతో పోలిస్తే 12.6శాతం అధికం. ఈ పెరుగుదలకు ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగుల ప్రయోజనాలపై అవగాహన పెరగడం, ఈపీఎఫ్‌వో కార్యక్రమాలు కారణమని మంత్రిత్వ శాఖ తెలిపింది.

యువత, మహిళలకు మెరుగైన అవకాశాలు

యువతలో వృద్ధి: జూన్‌లో చేరిన కొత్త సభ్యులలో 60.2శాతం మంది (0.64 మిలియన్లు) 18-25 సంవత్సరాల వయస్సు గలవారు. ఇది మే నెలతో పోలిస్తే 14.1శాతం అధికం. వ్యవస్థీకృత శ్రామిక శక్తిలోకి ప్రవేశిస్తున్న చాలామంది యువత, ముఖ్యంగా మొదటిసారి ఉద్యోగార్థులు ఉన్నారని ఇది సూచిస్తుంది.

మహిళా సభ్యులు: జూన్ నెలలో 4.7 లక్షల మంది మహిళా సభ్యులు, 3.0 లక్షల మంది కొత్త మహిళా సభ్యులు ఈపీఎఫ్‌వోలో చేరారు. ఇది జూన్ 2024తో పోలిస్తే 10.3శాతం, కొత్త సభ్యుల చేరిక 1.34శాతం పెరిగినట్లు సూచిస్తుంది. మహిళా సభ్యుల చేరికలో పెరుగుదల మరింత కలుపుకొని, వైవిధ్యభరితమైన శ్రామిక శక్తి వైపు మార్పును సూచిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

రాష్ట్రాలు %-% పరిశ్రమల వారీగా వృద్ధి

రాష్ట్రాల వారీగా చూస్తే.. మొత్తం ఉద్యోగాల కల్పనలో మొదటి ఐదు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు దాదాపు 61.5శాతం వాటాను కలిగి ఉన్నాయి. మహారాష్ట్ర ఒక్కటే ఈ నెలలో 20.03శాతం పే-రోల్‌ను జోడించింది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, హర్యానా, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాలు 5శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. పరిశ్రమల వారీగా చూస్తే, పాఠశాలలు, నిపుణుల సేవలు, భవన నిర్మాణ పరిశ్రమ, విశ్వవిద్యాలయాలు, కాలేజీలు వంటి రంగాలలో ఉద్యోగాల కల్పనలో గణనీయమైన వృద్ధి కనిపించింది. కాగా ఉద్యోగుల రికార్డులు నిరంతరం అప్‌డేట్ అవుతుంటాయని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ‘టీపాట్’..

### ధర వింటే మీరు షాక్ అవుతారు..

%రోడ్డు పక్కన అమ్మే టీ ధర రూ.10 నుండి రూ.1 లక్ష వరకు ఉంటుంది. కానీ, దాని ధర టీ మీద మాత్రమే ఆధారపడి ఉండదు. అది అందించే కప్పు, టీపాట్‌పై కూడా ఆధారపడి ఉంటుంది. టీ లాగే, కప్పులు, టీపాట్‌లు కూడా చాలా ప్రజాదరణ పొందాయి. కానీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన టీపాట్ ధర ఎంత ఉంటుందో మీరు ఊహించగలరా? దాని ధర మీరు అనుకున్నదానికంటే చాలా వందలు, వేల రెట్లు ఎక్కువ. అలాంటి ఖరీదైన టీ పాట్ గురించి ఇక్కడ తెలుసుకుందాం... ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ‘టీపాట్’.. ధర వింటే మీరు షాక్ అవుతారు..! ఇక ఆ టీ తాగాలంటే...%మీరు టీని ఇష్టపడితే, దాని విలువను మీరు తెలుసుకోవాలి. బీహార్, యుపిలోని కొన్ని ప్రాంతాలలో టీని ‘చా’ అని పిలుస్తారు. నిజానికి, టీ అంటే కేవలం టీ కాదు, ఫ్యాన్ అని అంటారు. చాలా మంది టీ తాగకుండా తమ రోజును ప్రారంభించారు.. క్రీ.పూ. 2737 ప్రాంతంలో, ఒక చైనా చక్రవర్తి టీని కనుగొన్నాడని నిపుణులు అంటున్నారు. నిజానికి, టీ ఆకులు అనుకోకుండా మరిగే నీటిలో పడ్డాయి. దానిని తాగిన తర్వాత చక్రవర్తికి దాని రుచి చాలా నచ్చింది. టీ చైనాలో కనుగొనబడినప్పటికీ, నేడు ఇది భారతదేశం, జపాన్‌లలో అత్యంత ప్రాచుర్యం పొందింది.రోడ్డు పక్కన అమ్మే టీ ధర రూ.10 నుండి రూ.1 లక్ష వరకు ఉంటుంది. కానీ, దాని ధర టీ మీద మాత్రమే ఆధారపడి ఉండదు. అది అందించే కప్పు, టీపాట్‌పై కూడా ఆధారపడి ఉంటుంది. టీ లాగే, కప్పులు, టీపాట్‌లు కూడా చాలా ప్రజాదరణ పొందాయి. కానీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన టీపాట్ ధర ఎంత ఉంటుందో మీరు ఊహించగలరా? దాని ధర మీరు అనుకున్నదానికంటే చాలా వందలు, వేల రెట్లు ఎక్కువ. అలాంటి ఖరీదైన టీ పాట్ గురించి ఇక్కడ తెలుసుకుందాఇక్కడ మనం మాట్లాడుతున్న టీపాట్ పేరు “ది ఈగోయిస్ట్”. ఈ అత్యంత ఖరీదైన టీపాట్ ధర 3,000,000 %ఖూ% డాలర్లు. ప్రస్తుత మార్కెట్ విలువను పరిశీలిస్తే, ది ఈగోయిస్ట్ ధర దాదాపు 25 కోట్ల రూపాయలు. ఈ ధరకు మీరు ఖచ్చితంగా ముంబైలో 4-5 ఫ్లాట్‌లను కొనుగోలు చేయవచ్చు. ఆ పాట్ తయారీలో మరింత ప్రత్యేకంగా చేయడానికి, దానిలో ఏనుగు దంతాలను ఉపయోగించారు. ఈ టీ పాట్ హ్యాండిల్ ఏనుగు దంతాలతో తయారు చేయబడింది

## తీజ్ పండుగ, మహిళల ఆచారాలు ,సంప్రదాయాలకు ప్రతీక


### డోర్నకల్ శాసనసభ్యులు ,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్




జేఎన్టీయూ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించిన తీజ్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% తీజ్ పండుగ అనేది మహిళల ఆచారాలు, సంప్రదాయాలకు ప్రతీక.వర్షాకాల సోయగాలను కీర్తిస్తూ జరుపుకునే ఈ పండుగ సమాజంలో ఆనందాన్ని, ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తుంది. విద్యార్థులు చదువులో ముందుకు సాగి, సమాజానికి సేవ చేస్తూనే మన సంస్కృతిని కాపాడుకోవాలి అని అన్నారు.విశ్వవిద్యాలయ ప్రాంగణం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి వాతావరణాన్ని సంతరించుకుంది.జానపద గీతాలు,నృత్యాలు,ఆటపాటలతో వేడుకలు వైభవంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, గిరిజన నాయకులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, విద్యార్థులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## వేల కోట్ల మనీ మాఫియా ఖతం..! ఆన్‌లైన్ నిర్వహిస్తే.. మూడేళ్ల జైలు, రూ. కోటి జరిమానా!



మజా పేరుతో మొదలవుతుంది.. ఒక చేత్తో పైసలిచ్చి మరో చేత్తో నోట్ల కట్టలను లాక్కుంటుంది. తర్వాత ఆర్థికంగా పీకల్లోతు నష్టాల్లో ముంచుతుంది. చివరాఖరుకు నిండు ప్రాణాలను బలి తీసుకుంటుంది. అదే ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారి. ఈ రాక్షస క్రీడకు ఇకమీదట ఫుల్‌స్టాప్ పడ్డట్టే. ఆ దిశగా తొలి అడుగు వేసింది మోదీ సర్కార్. కానీ, వేల కోట్ల సైజు ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ సామ్రాజ్యం అంత ఈజీగా ధమాలవుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న..!%ఆన్‌లైన్ బెట్టింగ్ జాడ్యం.. ఇదొక అంతులేని విషాదాల పరంపర. యువతను కమ్మేస్తుంది. తర్వాత కుమ్మేస్తుంది. ఒక్క తెలంగాణలోనే కేవలం నెలరోజుల్లో ఏడుగురి బలవన్మరణాలకు దారితీసింది. ఆర్థికంగా చితికిపోయి ఇంకా లక్షలాది కుటుంబాలు ఆర్థికంగా కుప్పకూలి, అప్పులపాలై, మానసిక ఒత్తిడి భరించలేక కుమిలిపోతున్నాయి. దేశవ్యాప్తంగా మృత్యు ఘంటికలు మోగిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ సిండికేట్‌పై టీవీ9 వరుస కథనాలు ప్రసారం చేస్తే ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది.

గేమింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీలు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీస్ శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసులు పెట్టి దర్యాప్తు జరుపుతున్నాయి. ఒక్క పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోనే 11 మంది తెలుగు యూట్యూబర్లపై గేమింగ్ యాక్ట్ కింద బుక్కయ్యారు. కానీ, అదంతా తాత్కాలికం. ఇప్పుడు శాశ్వత ప్రాతిపదికన గేమింగ్ యాప్స్‌కు చెక్ పెట్టబోతోంది మోదీ సర్కార్. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ ‘ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు’ను బుధవారం(ఆగస్టు 20) లోక్‌సభలో ప్రవేశపెట్టి, ఆమోదం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. ఆన్‌లైన్ గేమింగ్‌తో యువతలో వ్యసనం, ఆర్థిక నష్టాలు, మానసిక సమస్యలు, అవి మితిమీరితే ఆత్మహత్యల దాకా దారి తీస్తాయని కేంద్రప్రభుత్వం భావిస్తోంది. అందుకే ‘ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు’ను అమల్లోకి తీసుకొస్తోంది.ІІ ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్ పూర్తిగా నిషేధం.ІІ యువతను, పేద-మధ్యతరగతి కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడం.కొత్త చట్టం అమల్లోకి వచ్చాక ఈ-స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు లభిస్తుంది. ఈ-స్పోర్ట్స్ అంటే, బెట్టింగ్‌తో ప్రమేయం లేకుండా నైపుణ్యం ఆధారంగా వర్చువల్‌గా ఆడే పూర్తి చట్టబద్ధమైన ఎలక్ట్రానిక్ గేమ్స్. వీటిని మాత్రమే ఎంకరేజ్ చేయాలని సంకల్పించింది కేంద్ర ప్రభుత్వం. ఈ-స్పోర్ట్స్‌లో ఎటువంటి ఆర్థిక లావాదేవీలకు చోటు ఉండదు. వీటికోసం శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాలు ఏర్పాటు అవుతాయి. ఆన్‌లైన్ గేమ్స్‌కి ప్రత్యామ్నాయంగా సామాజిక విలువలతో కూడిన క్రీడల అభివృద్ధికి సైతం ప్రభుత్వం నుంచి మద్దతు దొరుకుతుంది. అటు, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌కి సంబంధించి ప్రకటనలు, లావాదేవీలు అన్నీ ఆగిపోతాయి. వాటికి సంబంధించిన పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ అవుతాయి.ఇకమీదట ఎవ్వరైనా ఆన్‌లైన్ గేమ్స్‌ని, ఆన్‌లైన్ మనీ గేమింగ్ సర్వీసెస్ నిర్వహిస్తే.. మూడేళ్ల జైలు శిక్ష, రూ. కోటి వరకు జరిమానా విధిస్తారు. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఆన్‌లైన్ గేమింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తే రెండేళ్ల జైలు, రూ. 50 లక్షల వరకు జరిమానా తప్పదు. ఆన్‌లైన్ గేమింగ్ కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలకు సహకరిస్తే బ్యాంకు యాజమాన్యాలపై కూడా నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు అవుతాయి. దాదాపు ఇటువంటి శిక్షలే వర్తిస్తాయి. ఆన్‌లైన్ గేమింగ్‌పై ఫిర్యాదులను పరిష్కరించడానికి, నియంత్రణ కోసం రూల్‌బుల్ రాయడానికి జాతీయ స్థాయిలో గేమింగ్ అథారిటీని ఏర్పాటు చేస్తుంది కేంద్రప్రభుత్వం.ఆన్‌లైన్ గేమింగ్ అంటే ఆషామాషీ కాదు. 25 వేల కోట్ల సైజు ఉన్న బడా పరిశ్రమ ఇది. పార్లమెంటు ఆమోదించిన ఈ బిల్లు అమల్లోకి వస్తే డ్రీమ్11, మై11సర్కిల్, విన్‌జో లాంటి బడాసైజు గేమింగ్ కంపెనీలు సైతం తీవ్రంగా ప్రభావితమవుతాయి. క్రికెట్ ఇండస్ట్రీకి భారీగా రెవెన్యూ తగ్గిపోతుంది. 2 లక్షల మంది వరకూ ఉపాధిని కోల్పోతారు. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్-%ూ×+ఖీ% లాంటి సంస్థలు ఈ బిల్లును మరణశాసనంగా భావిస్తున్నాయి. అటు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. లైసెన్సున్న గేమింగ్ కంపెనీలు మూతబడితే ఇల్లీగల్ ఆపరేటర్లు పుట్టుకొచ్చి, దొడ్డిదార్లో బెట్టింగ్ యాప్‌లను జనంలోకి తీసుకొచ్చే ప్రమాదముంది. ఇన్నేసి హెచ్చరికలున్నా ఖాతరు చేయలేదు మోదీ సర్కార్. ఉక్కుపాదం తప్పదని తేల్చిపారేసింది.

## జీఎస్టీలో లో పెనుమార్పులు.. ఏయే వస్తువుల ధరలు తగ్గబోతున్నాయి? పేదవాడికి లాభం ఎంత?

జీఎస్టీలో పెనుమార్పులు రాబోతున్నాయి. పేదవాడిపై భారం తగ్గి వారి జీవన ప్రమాణాలు పెరగబోతున్నాయి. అంటూ కేంద్రం ఆసక్తికర ప్రకటన చేసింది. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న జీఎస్టీ శ్లాబుల కోత.. దీపావళికల్లా పూర్తి రూపాన్ని సంతరించుకోనుంది. మరి ఈ మార్పుల తర్వాత ఏయే వస్తువుల ధరలు తగ్గబోతున్నాయి? దీనివల్ల పేదవాడికి కలిగే లాభం ఎంత?%భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట మీద నుంచి కీలక ప్రకటన చేశారు. జీఎస్టీ శ్లాబుల మార్పుతో దేశంలో సరుకుల ధరలు మరింత తగ్గి సామన్యుడిపై భారం తగ్గిపోతుందన్నారు మోదీ. ఈ ప్రకటన తర్వాత దేశంలో పెద్ద ఎత్తు చర్చ నడుస్తోంది. జీఎస్టీ ఎలా తగ్గిస్తారు? వేటిపై తగ్గిస్తారని అంతా చర్చించుకుంటున్నారు. కేవలం రెండే శ్లాబులతో జీఎస్టీలో మార్పులు రాబోతున్నాయి. ఢిల్లీలో %+ూ% కౌన్సిల్‌తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చర్చలు జరుపుతున్నారు. %+ూ% రేట్ల హేతుబద్ధీకరణతోపాటు కొన్ని స్లాబ్‌లు తగ్గించాలన్న ప్రతిపాదనలపై మంత్రుల బృందంతో చర్చిస్తున్నారు. ప్రస్తుత %+ూ%లో ఉన్న నాలుగు స్లాబ్‌లను తొలగించి రెండే చేయాలని చూస్తున్నారు. 5, 18 శాతం స్లాబ్‌లు కొనసాగించాలని.. కొన్నింటిపై మాత్రమే 40 శాతం ఉండాలని ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ కౌన్సిల్‌తో కలిసి.. రాష్ట్ర ఆర్థికమంత్రుల అభిప్రాయాలను కూడా తీసుకుని.. చివరికి జీఎస్టీ సవరణలు చేయబోతోంది.ఇప్పటివరకు ఉన్న 12, 28 శాతం పన్ను శ్లాబులు ఇకపై ఉండవు. ఈ శ్లాబుల్లో ఉన్న వస్తువులను మిగిలిన శ్లాబుల్లో కలుపుతారు. ఇప్పటివరకు ఈ శ్లాబుల్లో ఉన్న వాటిని ఏ స్లాబ్‌లకు మార్చాలో కసరత్తు చేస్తారు. పేద, మధ్యతరగతి, వ్యవసాయ రంగానికి పన్ను భారాన్ని తగ్గించడం కోసం %+ూ%లో సంస్కరణలు తెస్తున్నట్టు కేంద్రం చెప్తోంది. దీపావళి 2025 నాటికి, భారత ప్రభుత్వం జీఎస్టీలో ఈ మార్పులు తీసుకురానుంది. అయితే హానికరమైన వస్తువులపై 40% ప్రత్యేక రేటు ఉంటుంది. ప్రస్తుతం 12% శ్లాబులో ఉన్న 99% వస్తువులు 5% శ్లాబులోకి మారుతాయి. 28% శ్లాబులో ఉన్న 90% వస్తువులు 18% శ్లాబులోకి మారుతాయి. %+ూ% చట్టం ప్రకారం పాన్‌మసాలా, పొగాకు, ఆన్‌లైన్ గేమింగ్ లాంటి డీమెరిట్ వస్తువులతో 40 శాతం పన్నుతో స్లాబ్ ఉంటుంది.బియ్యం, గోధుమలు, పప్పులు, తాజా కూరగాయలు, పండ్లు 0% జీఎస్టీలో కొనసాగుతాయి. పాలు, పెరుగు, మజ్జిగ %-% పన్ను లేకుండానే లభిస్తాయి. బ్రాండెడ్ బియ్యం, గోధుమ పిండి, నెయ్యి వంటి ప్యాక్ చేయబడిన ఆహార వస్తువులపై జీఎస్టీ 5శాతానికి తగ్గుతుంది. ఆరోగ్యం, విద్య ఆరోగ్య సంరక్షణ సేవలు పన్ను లేకుండా.. లేక చాలా తక్కువ రేటుతో లభిస్తాయి. ముఖ్యమైన ఔషదాలు చాలా వరకు 12% నుండి 5%కి లేక.. సున్నా రేటుకు మారతాయి. విద్యా సేవలు %-% జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు పొందుతాయి. శానిటరీ నాప్కిన్లు 0% జీఎస్టీతో కొనసాగుతాయి. అన్ని దుస్తులు, వస్త్రాలు వాటి ధరతో సంబంధం లేకుండా ఒకే విధంగా 5% జీఎస్టీ ఉంటుంది. ప్రస్తుతం 1,000 లోపు వస్తువులకు 5%, 1,000 రూపాయల కంటే ఎక్కువ వస్తువులకు 12% జీఎస్టీ విధిస్తున్నారు. పత్తి, పట్టు నూలు, బట్టలు వంటి వస్త్ర పదార్థాలు 5% జీఎస్టీలో కొనసాగుతాయి. ఈ మార్పు వల్ల అన్ని వర్గాల వారికి దుస్తులు మరింత అందుబాటులోకి రానున్నాయి. ఇక మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలపై 18శాతం జీఎస్టీ విధిస్తారు.జీఎస్టీ శ్లాబుల మార్పుతో టూత్‌పేస్ట్, సబ్బులు, షాంపూలు వంటి రోజువారీ వస్తువులకు ప్రయోజనాలు కలుగుతాయి. ప్యాక్ చేసిన ఆహార వస్తువులపై 5% మాత్రమే జీఎస్టీ ఉంటుంది. వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులపై %-% కొన్ని వస్తువులకు శాతానికి రేటు తగ్గే అవకాశం ఉంది. చిన్న కార్లు, ద్విచక్ర వాహనాలు 28% నుంచి 18శాతానికి రేటు తగ్గింపుతో వినియోగదారులకు ప్రయోజనం చేకూరనుంది. ప్రజా రవాణా నాన్- ఏసీ సేవలకు 5% మాత్రవే జీఎస్టీ ఉంటుంది. ఆటో రిక్షాలు, ట్యాక్సీలకు జీఎస్టీలో మార్పులేదు. పేదరికం దిగువన ఉన్న ప్రజల జీవనశైలిని మెరుగుపర్చేందుకు ఇవి తోడ్పడతాయంటున్నారు నిపుణులు.%+ూ% స్లాబ్‌లపై చర్చించే మంత్రుల బృందానికి కన్వీనర్‌గా బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఉన్నారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కేరళ మంత్రులు కూడా %+శీవీ%లో ఉన్నారు. మెరిట్, స్టాండర్డ్ కేటగిరీ కింద వస్తువులను వర్గీకరించి.. వీటన్నింటినీ 5శాతం, 18 శాతం కింద రెండు స్లాబ్‌లకు తీసుకురావడంపై కేంద్రం చేసిన ప్రతిపాదనలపై తుది నిర్ణయం తీసుకుంటారు.

## రైళ్లలో కూడా విమానాల మాదిరిగానే నిబంధనలు.. ఈ తప్పు చేస్తే భారీ జరిమానా తప్పదు

: భారత రైల్వే ప్రయాణికుల కోసం మెరుగైన సేవలు అందిస్తుంటుంది. కానీ ఇప్పుడు ప్రయాణికులకు షాకిచ్చి నియమాలను మార్చబోతోంది. రైల్వే నియమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. కానీ ఇప్పుడు వాటిని కఠినంగా అమలు చేస్తారు. ప్రతి ప్రయాణికుడి తరగతి ప్రకారం..అఎఖఅ ఖఅశ్రీఖఎం%: మీరు రైలులో ప్రయాణించి ఎప్పుడూ బరువైన బ్యాగులతో బయటకు వెళుతుంటే ఇప్పుడే కొంచెం జాగ్రత్తగా ఉండండి. రైల్వేలు ఇప్పుడు ప్రయాణికుల లగేజీపై నిఘా ఉంచడానికి సన్నాహాలు చేస్తున్నాయి. విమానాశ్రయంలో బ్యాగుల బరువును తూకం వేసినట్లే ఇప్పుడు రైళ్లలో కూడా అదే నియమం అమలు కానుంది. అంటే నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ లగేజీని తీసుకెళ్లినందుకు మీరు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

మనీ కంట్రోల్ నివేదిక ప్రకారం.. రైల్వే మంత్రిత్వ శాఖలోని సమాచార, ప్రచార కార్యనిర్వాహక డైరెక్టర్ దిలీప్ కుమార్ ఇక నుండి ప్రయాణికులు తమ లగేజీని రైల్వే స్టేషన్‌లో తూకం వేయవలసి ఉంటుందని స్పష్టం చేశారు. దీని కోసం ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను ఏర్పాటు చేస్తారు. బ్యాగ్ నిర్దేశించిన బరువు కంటే ఎక్కువగా ఉంటే ప్రత్యక్ష జరిమానా విధిస్తారు. మొదటి దశలో ప్రయాగ్‌రాజ్, మీర్జాపూర్, కాన్పూర్, అలీఘర్ వంటి పెద్ద స్టేషన్లలో ఈ వ్యవస్థను ప్రారంభిస్తున్నారని తెలిపారు. తర్వాత అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి వస్తుందన్నారు రైల్వే నియమాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. కానీ ఇప్పుడు వాటిని కఠినంగా అమలు చేస్తారు. ప్రతి ప్రయాణికుడి తరగతి ప్రకారం లగేజీని తీసుకెళ్లే పరిమితి నిర్ణయిస్తారు. ఫస్ట్ ఏసీలో ప్రయాణించే వారు 70 కిలోల లగేజీని తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. అదనంగా 15 కిలోల అలవెన్స్ ఉంటుంది. అవసరమైతే పార్శిల్ వ్యాన్‌లో 65 కిలోల వరకు లగేజీని బుక్ చేసుకోవచ్చు. సెకండ్ ఏసీకి 50 కిలోల పరిమితిని నిర్ణయించారు. 10 కిలోల అలవెన్స్‌తో పార్శిల్ వ్యాన్‌లో 30 కిలోలు ఎక్కువగా తీసుకెళ్లవచ్చు. థర్డ్ ఏసీ, ఏసీ చైర్ కార్‌లో ప్రయాణించే వారు 40 కిలోల వరకు లగేజీని తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. 10 కిలోల అలవెన్స్ కూడా ఉంది. పార్శిల్ వ్యాన్‌లో 30 కిలోలు ఎక్కువగా బుక్ చేసుకోవచ్చు.

# తాజా ఫ్రూట్స్‌తోనే ఆరోగ్యం..

## - పండ్లు,పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు



మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు. మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?

ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

**పుచ్చకాయతో ఎంతో చలువ..**

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

**పోషకాల సపోట..**

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

**దానిమ్మతో రక్తహీనత దూరం..**

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

**అరటితో జీర్ణం..**

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

**పైనాపిల్‌లో ఎన్నో విలువలు..**

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

**జామతో జీవకణాల వృద్ధి..**

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పొడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

**శరీర వేడి తగ్గించే కర్బూజ..**

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది.

ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది.

ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

**యాపిల్‌కు సాటిలేదు..**

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది.

అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

**నిమ్మకు తిరుగులేదు..**

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది.

ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి.

ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

**రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..**

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళ్లు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్ధకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.

**బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..**


బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.

కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, ఫొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. ఆస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

**మామిడితో మజా..**

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి. పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథెనిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# మీ పిల్లలకు టీకాలు వేయిస్తున్నారా? అయితే ఈ విషయాలు తప్పకుండా గుర్తుంచుకోండి



పుట్టినప్పటి నుంచి బిడ్డకు ఎప్పటికప్పుడు ఎన్ని టీకాలు వేయాలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయడం చాలా అవసరం. పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలంటే పీడియాట్రిక్ వైద్యుడు సూచించిన టీకాలు వేయాలి. పిల్లలకు టీకాలు వేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అయితే పిల్లలకు టీకాలు వేయించే ముందు తల్లిదండ్రులు తప్పకుండా ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేంటో తెలుసుకుందాం.

**రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:**

ప్రస్తుత కాలంలో టీకాలు కూడా ఖరీదైనవి. ముఖ్యంగా, నొప్పిలేని టీకాలు అందుబాటులో ఉన్నాయి. అంటు వ్యాధులతో పోరాడే ప్రయత్నంలో, మానవ రోగనిరోధక శక్తిని సున్నితం చేయడం ద్వారా టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాక్సినేషన్ అనేది వ్యాధికారక లేదా వ్యాధికారక ప్రేరిత ప్రోటీన్‌లలో కొంత భాగాన్ని బహిర్గతం చేసిన తర్వాత మానవ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థ వ్యాధికారక కారకాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను, జ్ఞాపకశక్తి కణాలను ఉత్పత్తి చేస్తుంది. వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి సహాయపడుతుంది. పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారు. బాల్యంలో రోగనిరోధకత బలమైన రక్షణ ప్రతిస్పందన, సమర్థత, రక్షణ వ్యవధిని అందిస్తుంది.

**టీకాల విషయంలో వీటిని గుర్తుంచుకోండి:**

- మీ శిశువైద్యునితో రోగనిరోధకత షెడ్యూల్ గురించి తెలుసుకోని వాటి గురించి చర్చించండి
- మునుపటి టీకాల రికార్డును డాక్టరుకు చూపించండి.
- మునుపటి టీకా దుష్ప్రభావాల గురించి చెప్పండి
- పిల్లల గురించి ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులను తెలియజేయండి
- టీకాలు వేయడానికి ముందు పిల్లవాడు ఆరోగ్యంగా ఉన్నాడా లేదా పరీక్షించండి.
- నొప్పిని తగ్గించడానికి ఇంజెక్షన్ సైట్‌పై గట్టిగా నొక్కండి.
- టీకా నుండి ఏవైనా దుష్ప్రభావాల కోసం చెక్ చేయండి.

**టీకా విషయంలో ఇలా చేయకూడదు:**

- టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత ఉన్న వైద్యుడి దగ్గర మాత్రమే టీకాలు వేయించాలి.
- టీకా షెడ్యూల్‌ను మిస్ చేయవద్దు
- ఇంజెక్షన్ సైట్‌ను తీవ్రంగా రుద్దవద్దు
- టీకాకు ముందు డాక్టర్ సూచించని మందులు, యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దు.



# హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే.. వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు.. ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటో తెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

**గుండెపోటుకు కారణాలు**

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్‌లు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

**ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..**

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

**మద్యపానం:** పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

**ధూమపానం:** పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు.

ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.